# అప్పుల కుప్పగా తెలంగాణ రాష్ట్రం

## కేంద్ర మంత్రి బీ.ఎల్.వర్మ



2లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

మంగళవారం 20, జూన్ 2023 16 పేజీలు





## ఇంటర్ విద్యాశాఖలో..

# వసూళ్ల... పర్వం!


2లో..

**అనుమతులు లేని విద్యా సంస్థలే టార్గెట్..!!**

**ఆ అధికారిది అందె వేసిన చేయి....!!**

ఖమ్మం, ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు రెండు చేతులా చేయి చాచే ధోరణి అవలంభిస్తున్నారు. వసూళ్ల పర్వంలో రాష్ట్రంలోనే టాప్ పొజిషన్‌లో ఉన్నారనే అభియోగాలు వస్తున్నాయి. అనుమతులు లేని కళాశాలలు, అకాడమీలు, ట్యూషన్ పాయింట్లను టార్గెట్‌లుగా ఎంచుకొని పెద్ద మొత్తంలో పైసలు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల వసూళ్ల





## మొక్కల పెంపకంతోనే..

# పర్యావరణ పరిరక్షణ

**-రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం**

**-ఎన్ఎస్‌పీ కెనాల్ వాక్ వే వెలుగుమట్లలో భారీ సంఖ్యలో మొక్కలు నాటి సభలో మాట్లాడిన మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

పుడమి పులకరించేలా ప్రకృతి పరవసించేలా హరితహారం పథకం రాష్ట్రంలో విప్లవాత్మమైన మార్పును సృష్టించిందని, రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో పునర్నిర్మాణ ఎజెండాను భుజానికి ఎత్తుకుని విజయవంతంగా అమలు చేయడం జరిగిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం హరితహారం దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం ఎల్‌బి నగర్‌లోని ఎన్ఎస్‌పి కెనాల్ వాక్‌వే గట్టు పొడవునా నాట తలపెట్టిన 5 వేల మొక్కల కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ మొక్కలు నాటి ప్రారంభించారు.



2లో...

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ భార్యకు..

# డీటీ ఉద్యోగం

**-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**


**-మంత్రి పువ్వాడ హర్షం**

ఖమ్మం, ప్రభాతవార్త

అటవీ రక్షణలో విధి నిర్వహణలో ప్రాణం కోల్పోయిన ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు భార్య భాగ్యలక్ష్మిని డిప్యూటీ తహశీల్దార్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హరితోత్సవం సందర్భంగా నియామక పత్రాన్ని సీఎం కేసీఆర్ అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎఫ్ఆర్వో శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల



2లో..





2లో...

# పోరాడితేనే ఇళ్ల స్థలాలు

**-కేంద్ర, రాష్ట్రాలు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలి**

**-ఎర్రజెండా పోరాట ఫలితమే ఖమ్మం చుట్టు పక్కల నగర్‌లు**

**-ఇళ్ల స్థలాల కోసం ధర్నాలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, నాయకులు నున్నా**

**-ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలు ఇస్తాం : ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ**

రఘునాథపాలెం, ప్రభాతవార్త

పోరాడితే ఇళ్ల స్థలాలు వస్తాయని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితమే ఖమ్మం చుట్టు పక్కల కొత్త నగర్‌లు ఏర్పాటయ్యాయన్నారు. 2022 నాటికి దేశంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేస్తామన్న కేంద్ర ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో

## ఇంటర్ విద్యాశాఖ వసూళ్ల పర్వం ....!!

(మొదటి పేజీ తరువాయి..)

బాగోతంపై ఏ ఒక్కరిని కదిలించినా కూడా వారు చేసే నిర్వాకంపై కథలు, కథలుగా చెప్పుకుంటున్నారు. ఓ జిల్లా స్థాయి అధికారి గత అనేక ఏళ్లుగా జిల్లాలో తిష్ట వేసి ఇటువంటి అడ్డగోలు కార్యానికి శ్రీకారం చుడుతున్నారు. అందుకే ఆ అధికారి కనీసం అనుమతులు లేని విద్యా సంస్థల వైపుగానీ, అ కాడమీల వైపు గానీ, ట్యూషన్ పాయింట్ల వైపుగానీ కనీసం చుట్టపు చూపుకైనా వెళ్లడం లేదు. వారి కార్యానికి ఇబ్బందులు ఎదురైనప్పుడు, జేబు బరువు తగ్గినప్పుడు, నోటీసులు పంపిస్తూ తమ వైపు తిప్పుకునే ఎత్తుగడలు నోటీసుల రూపంలో ఉంటుందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అకాడమీలను నివారించే అధికారం తమ పరిధిలో లేదంటూనే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఆయా సంస్థలలో రాత్రింభవళ్లు విద్యనభ్యసిం చడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో బాబుగారు సెలవు ఇవ్వాల్సి ఉంది. గత అనేక ఏళ్లుగా ఖమ్మం జిల్లాలో తిష్ట వేసినప్పటికీ ఎక్కడా కూడా తనిఖీలు నిర్వహించడం గానీ, అనుమతులు లేని కళాశాలలను సీజ్ చేయడం కానీ, క నీసం ప్రెస్ నోట్ రిలీజ్ చేయడం కానీ చేయకపోవడం వారి అడ్డగోలు వసూళ్ల పర్వానికి నిదర్శంగా ఉందని చెప్పుకోవాలి. ఖమ్మంలో చైతన్యం ఎక్కువైన ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఓ విద్యా సంస్థ నిర్వాహకులు గల్లీ గల్లీన కళాశాలలను ఏర్పాటు చేసి ఆ భవనంలోనే హాస్టల్ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని పెద్ద మొత్తంలో విద్యార్థులను సమీకరించి సొమ్ము చేసుకుంటుంటే అవి చాలవన్నట్లు ఆ సంస్థ పేరుతోనే ఖమ్మం టేకులపల్లి బ్రిడ్జి బైపాస్‌రోడ్డులో అద్దె భవనంలో కుంపటి పెట్టి అకాడమీని కొనసాగిస్తుంటే బాబుగారు కనీసం ఆ ఛాయలలోకి కూడా వెళ్లకపోవడం విశేషం. ఇంటర్మీ డియట్ విద్యాశాఖలో అంతా తానై వ్యవహరిస్తు ఆ అధికారి పుత్ర రత్నం అదే కళాశాలలో విద్యనభ్యసిం చడంతో ఆ కళాశాలపై ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది. ఫీజులు ఆ సంస్థకు చెల్లించకపోయినా పరవాలేదు కానీ, తమ వైపు కన్నెత్తి చూడొద్దని లోపాయికారి ఒప్పందంతో వారి ఇరువురి మధ్య జంట కవుల స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. ఎక్కడ చూసినా అనుమతులు లేని విద్యా సంస్థలు రోజు రోజుకు పెరిగిపోతున్నా కూడా వాటిని నివారించడ కుండా కనీసం తనిఖీలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాల కు తావిస్తోంది.. ఆ అధికారి గతంలో వేరే జిల్లాకు బదిలీపై వెళ్లినా కూడా చేయిచాచే దొరతీకి అలవాటు పడటంతో బాబుగారు చక్రం తిప్పి తిరిగి యదా స్థానంలోకి వచ్చి కూర్చున్నారు. నా అంత మంచివాడే లేరంటూ, అవినీతి అంటే ఎంటో తెలిదన్నట్లు వచ్చి పోయే వాళ్లకు లెక్చర్ ఇస్తుంటారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ గాడి తప్పుతుంటే నివారించాల్సి న అధికారి ఆయనే కేంద్ర బింధువుగా మారడం గమనార్హం. ఖమ్మం జిల్లాలో రాజకీయాలు పెరిగిపోయాయని, ఒత్తిళ్ల అధికంగా ఉంటాయని, సామాజిక కుల ప్రభావం దండిగా ఉందని, తమ లాంటి వాళ్లను రాజకీయంగా ఒత్తిడిలకు గురి చేస్తున్నారని కల్లబొల్లి కబుర్లు అక్కడక్కడా వినిపిస్తుంటారు. జిల్లా స్థాయి అధికారై ఉండి తన పని తాను చేసుకుంటూ వెళ్లాల్సి వుండగా, అన్నింటిలో తలదూరుస్తూ అనుమతుల లేని విద్యా సంస్థలకు ఆర్యం పోస్తూ ఉండటం విశేషం. ఈ బాబుగారి వ్యవహారంపై సంబంధిత విద్యా సంస్థల నిర్వాహకులే కథలు కథలుగా చెప్పుకోవడం విశేషం.ఎవరైనా అనుమతులు లేని విద్యా సంస్థలపై ఫిర్యాదు చేసినా లేదా, అక్కడ జరుగుతున్న అన్యా యాలపై సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఆ సమాచారాన్ని వెంటనే ఆయా సంస్థల నిర్వాహకులకు ఆ అధి కారి తెలియజేయడం చూస్తుంటే వారి నిర్వాకం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక సంస్థకు అనుమతి ఉంటే అదే సంస్థ పేరుతో మరో చోట బహుళ అంతస్తులను అద్దెకు తీసుకొని బ్రాంచీలను కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వాటిని నివారించాల్సి న అధికారి కనీసం తనిఖీ కూడా చేయక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటువంటి అధికారుల పట్ల జిల్లా కలెక్టర్ , హైదరాబాదు స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే నిఘా పెట్టి చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో హరితహారం



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలలో భాగంగా దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది పురుషోత్తపట్నంలోని గోశాల నందు హరిత హార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్ భార్యకు డిటి ఉద్యోగం

ఆదుకుందని, వారి సతీమణికి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగాన్ని కల్పించడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వారి కుటుంబం తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లి మరణానికి కారకులైన కుమారులకు జైలుశిక్ష

కొత్తగూడెం లీగల్, జూన్ 19 - ప్రభాతవార్త:

తల్లి మరణానికి కారకులైన నలుగురు కుమారులకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి సోమవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలిలా ఉన్నాయి... మొండికుంట గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సెక్రటరీ పసుపులేటి కృష్ణ 2016 ఆగష్టు 11న మధ్యాహానం 3 గంటలకు మొండికుంట గ్రామానికి చెందిన కందిమళ్ల సరోజనమ్మ భర్త నరసింహారెడ్డి, వృద్ధురాలు తన కన్న ఐదుగురు కుమారులు సుధాకర్‌రెడ్డి అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శేఖర్‌రెడ్డిలు ఆమె బాగోగులు చూడనందున తన వృద్ధాప్యం పట్టించుకోనందున ఉండటానికి ఇల్లు కానీ, తినడానికి భోజనం కానీ పెట్టనందున ఆమె గ్రామ పంచాయతీ కార్యాలయం 2016 ఆగష్టు 10న మొండికుంట పంచాయతీ కార్యాలయానికి వచ్చి దీక్షకు కూర్చుంది. 11వ తేదీన స్పృహ తప్పి పడిపోయిందని, భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా చనిపోయినట్లుగా అధికారులు ధృవీకరించారు. ఈ విషయమై అప్పటి ఎస్సై సంతోష్ ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 16 మంది సాక్షుల విచారణ అనంతరం ఆమె కుమారులపై నేరం రుజువైందని కోర్టు భావించి ఒక్కొక్కరికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ మీరజ్ ఫిర్దోస్, కోర్టు లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, పీసీ ఈశ్వరరావులు సహకరించారు.

## అప్పుల కుప్పగా తెలంగాణ రాష్ట్రం

-తెలంగాణలో రాబోయేది బీజేపీ పాలనే

-కేంద్ర మంత్రి బీ.ఎల్.వర్మ

భద్రాచలం, ప్రభాతవార్త :

జన్ సంపత్, అభియాన్‌లో భాగంగా భద్రాచలం అసెంబ్లీ స్థాయి బీజేపీ కార్యకర్తలకు,అనుబంధ మోర్చాలకు దిశానిర్దేశం చేసేందుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం విచ్చేసిన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార శాఖ మంత్రి బి.ఎల్.వర్మ స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, ఆలయ అధికారులు అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా మంత్రి బి.ఎల్.వర్మ శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం హరిత హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలకు దిశాదశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, రాష్ట్ర విభజన నాటికి తెలంగాణ రాష్ట్రం రూ.60 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉందని, రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్ల పరిపాలనలో రూ.5లక్షల కోట్లు అప్పులు పాలు చేసిందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిధులను దారి మళ్లించి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వమే పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, జంధన్‌యోధన, జనని సురక్ష యోజన లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. దేశ ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వం కోరుకుం టున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి లక్షలాది కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతుల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ధ్యేయంగా భావించి నేరుగా రైతుల ఖాతాలోకి నగదు జమ చేస్తుందని అన్నారు. అబద్ధాలపైన, మోసాలపైన, అవినీతిపైన బీఆర్ఎస్ ప్రభుత్వం నడుస్తుందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగా ణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, ఇక్కడ ఏర్పడ బోయేది బీజేపీ ప్రభుత్వ మేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహరా, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం వెలుగుమట్ల ఫారెస్ట్ రేంజ్ నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. రాష్ట్రం పచ్చలహారంలా మారాలనే ఉద్దేశంతో ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటాడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 14,864 నర్సరీల ఏర్పాటు చేశామని, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఐ), స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు 2021 ప్రకారం 2015-21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85శాతం పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి, సిద్దార్ద్ విక్రమ్ సింగ్, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పోరాడితేనే ఇళ్ల స్థలాలు

ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడారు. సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలు రాష్ట్రం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం రూ. 10 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2006లో ఇదే స్థలంలో పెద్ద పోరాటం చేసిన ఫలితంగానే ఇళ్ల స్థలాలు వచ్చాయన్నారు. ఇల్లు లేని వారికి స్థలాలు ఇవ్వాలంటూ ఎనిమిది రోజుల పాటు పోరాడిన ఫలితంగానే సర్వే చేసి 6800 మందిని అర్హులుగా నిర్ధారించినట్లు తెలిపారు. ఖమ్మంలోని వైఎస్ఆర్ నగర్, కేసీఆర్ నగర్, ఉదయ్‌కుమార్ నగర్, రమణగుట్ట, వికలాంగుల కాలనీ, ఇలా ఎన్నోనగర్‌లు ఎర్రజెండాల పోరాట ఫలితంగానే ఆవిర్భవించాయన్నారు. కొర్పరేట్లు పది ఎకరాలు అడిగితే 15 ఎకరాలు ఇస్తున్న ప్రభుత్వాలు నిరుపేదలకు 125 గజాల ఇళ్ల స్థలం ఇవ్వడానికి వెనుకాడుతున్నాయని ధ్వజమెత్తారు. 9 ఏళ్లలో ఎనిమిది వేల మందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామన్న కేసీఆర్ కేవలం 2000 మందికి మాత్రమే రెండు పడకలగదులు ఇచ్చిందన్నారు. గృహలక్ష్మి పథకం కింద సొంత స్థలం ఉన్న వారికి రూ. ఐదు లక్షల చొప్పున ఇస్తామన్న ప్రభుత్వం దానికి రూ. 3 లక్షలకు కుదించిందని తెలిపారు.అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రెండు వేల పెన్షన్‌ను రూ. 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి వెంటనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. వివిధ సమస్యల దరఖాస్తులను తహశీల్దార్ శైలజకు ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ధర్నా వేదిక వద్ద అందజేశారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలు : తహశీల్దార్ శైలజ**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ హామీ ఇచ్చారు. ధర్నా స్థలి వద్ద వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ప్రస్తుతం సైట్ క్లోజ్ అయిందని, మీ సేవలో అప్లై చేసుకుంటే ఒపెన్ అయ్యాక ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. 2014 లోపు ఆక్రమించుకొని నివసిస్తున్న వారికి మొదట్లో పట్టాలిచ్చామని, 2020 వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని పై అధికారులకు పంపుతామన్నారు.సిఐటియు నాయకులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రమ్, నాయకులు యర్రా శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, మేకల సంగయ్య, రమ్య, భూక్యా శ్రీనివాస్, ఎంఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మణిహారం హరితహారం

-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మొక్కలు నాటారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సండ్రేలపాడు ఫారెస్టు నర్సరీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం పలువురు ఫారెస్టు సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ, బీఆర్‌టీయూ ప్రెసిడెంట్ సానికొమ్ము శంకర్‌రెడ్డి, సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు చైతన్యరెడ్డి, మండల యంగ్ అండ్ డైనమిక్ యూత్ లీడర్ గుంటుపల్లి రామకృష్ణ, యూత్ ప్రెసిడెంట్ నాని, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం కదం తొక్కిన కాపులు

ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త:

మున్నూరు కాపు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి మున్నూరు కాపులో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనివ్వాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా జేసీ మధుసూదన్‌రావుకి జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిల మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రాష్ట్ర సెక్రటరీ శెట్టి రంగారావు, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, గౌరవ



సలహాదారు లు ఆర్జేసీ కృష్ణ, మెంతుల శ్రీశైలం, జాబిశెట్టి శ్రీనివాసరావు తదితరులున్నారు

## లక్షలోపు రుణాలు మాఫీ చేయాలి

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోగా ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపోయిన పంటలు పరిశీలించి రూ.10వేలు పంట నష్టపరిహారం అందిస్తానని, రైతులకు పంట నష్టపరిమారం అందించకపోవడం, రైతులకు రూ.లక్ష లోపు రుణాలను పూర్తిగా మాఫీ చేయకపోవడంతో ప్రభుత్వంపై రైతులకు వ్యతిరేకత కలుగుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వీటి పరిష్కారం కొరకు సీపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమాయత్త పరిచి రానున్న రోజులలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్, దేవరకొండ రామకృష్ణ, షేక్ లాల, తోట సాంబశివరావు, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ నాగుల మీరా తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా కాటమయ్య సంబురాలు

బోనకల్ ప్రభాతవార్త:

మండలంలోని ఆళ్ళపాడు గ్రామంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు కందుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా కాటమయ్య సంబరాలు జరుపుకోవడం జరిగింది. ముందుగా గౌడ సంఘ కులస్తులంతా ఒక్క చాటుకు పొగై అక్కడ నుండి మొకు మొత్తాధులు తీసుకుని గ్రామంలోని గౌగడ సంఘంలోనే అన్ని ఇళున్ల కలియ తిరుగుతూ నైవేధ్యం కొరకు తల కొంచెం బియ్యం, పప్పులు ఎవరికి తోచిన విధంగా వారు తీసుకుని కాటమయ్య వద్దకు వెళ్లి పాలు పొంగళ్లు చేసి నైవేద్యం సమర్పించి గౌడ కులస్తులు ఘనంగా మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, కందుల శ్రీను, బండి నాగేశ్వరరావు, బండి గోపి, నర్సింగుల నరేష్, మరీదు హరికృష్ణ, తోట మనోహర్, అరవపల్లి గోపి, మరీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన సిపిఎం బృందం

బోనకల్ ప్రభాతవార్త:

రావినూతనల గ్రామంలో సోమవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను రావినూతల సిపిఎం బృందం పరిశీలించింది. వారికి భ్రుత్వం నుంచి సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని, చేసిన పనికి డబ్బులు సకాలంలో బ్యాంకులో పడుతున్నాయా అని, ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జోన్ కన్వీనర్ గుగులోతు పంతు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22వ తేదీన ఎండిఓ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నదని, అక్కడకు అందరూ హాజరుకావాలని తెలియజేశారు. ఈ బృందంలో మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, రావినూతల శాఖ కార్యదర్శులు డాక్టర్ గోపి, మంద వీరభద్రం, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ తాళ్లూరి బాబు, రైతు సంఘం నాయకులు దొండపాటి సత్యనారాయణ, బానోతు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్యాయం చేస్తే పోడు పోరాటాలు తప్పవు




కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:

పోడు పట్టాల జారీ విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం కొర్రీలు పెట్టి పేదలకు అన్యాయం చేయాలని చూస్తే పోడు పోరాటాలు తప్పవని సీపీఐ జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా హెచ్చరించారు. స్థానిక శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన పాల్వంచ మండలంలోని రేగలగూడెం, చంద్రాలగూడెం, చిట్టిరామవరం గ్రామాలకు చెందిన పోడు బాధితుల సమావేశంలో మాట్లాడారు. పోడు సాగుదారులందరికీ పట్టాలు జారీ చేసానతమని ప్రభుత్వం ప్రకటించి ఆ ప్రక్రియకు పూనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పోడు రైతులను ఇబ్బందులకు గురి చేసే చర్యలు సాగుతున్నాయన్నారు. పోడు నుంచి దూరం చేసేందుకు అధికారులు పూనుకోవడంతో బాధిత పేద పోడు రైతులు కోర్టులను ఆశ్రయించి పోడు దక్కించుకున్నారని, దీన్ని సాకుగా చూపిస్తు పోడు పట్టాలు ఇవ్వకుండా పేచీలు పెట్టడం సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో కుంజా ఈశ్వర్, వజ్జా నారాయణ, ఈసం నారాయణ, కల్తీ భూమయ్య, ఈసం సుందర్‌రావు, బొమ్మల సురేష్, జబ్బ సత్తెమ్మ, ఈసం వెంకటేశ్వర్లు, చిన్న శేషయ్యలు పాల్గొన్నారు.

## ఏరియా జీఎంకు ఘనంగా వీడ్కోలు సన్మానం



కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జీఎంగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్పోరేట్‌కు బదిలీ అయిన జీఎం జక్కం రమేష్‌ను జీఎం కార్యాలయం అధికారులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుధాఘాతంతో పూరిగుడిసె దగ్ధం

కరకగూడెం,ప్రభాతవార్త:

విద్యుధాఘాతంతో పూరిగుడిసె దగ్ధమైన ఘటన మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిరుమళ్ల గ్రామానికి చెందిన బోడ రాము సోమవారం కుటుంభ సభ్యులు ఇంట్లో సమయంలోనే .సాయంత్రం 4 గంటల ప్రాంతంలో పూరిగుడిసె నుండి మొదట పొగలు రాగా,ఆ తరువాత ఒక్క సారిగా పెద్ద మంటలు చెలరేగాయి.ఈ ఘటనలో పూరిగుడిసె పూర్తిగా దగ్ధమైంది.గుడిసెలో ఉన్న బట్టలు,నగదు 10వేలు,కూలర్.ఫ్రిజ్. నిత్యావసర వస్తువులు బూడిదయ్యాయి.కట్టుబట్టలతో బాధిత కుంటుంభం బజారున పడిందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సరఫరాలో రెండు పేస్ ల కరెంటు రావడంతోనే మంటలు చెలరేగి పూరిగుడిసె పూర్తిగా కాలి బూడిదయ్యిందంటూ బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జక్కంపూడి సత్యం పార్ధీవదేహానికి ఘన నివాళులు



తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి సత్యం (80) మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ కృష్ణ ప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, కొండూరు కోటేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ఎంపిపి దొడ్డా శ్రీను తదితరులు సందర్శించి నివాళులర్పించారు. జక్కంపూడి సత్యం గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండే వారని, కాంగ్రెస్ పార్టీ కోసమే సత్యం చివరి వరకు పనిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు గోపాలరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ దీవెల కృష్ణయ్య, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, మువ్వా మురళి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఇంజం కృష్ణార్జునరావు, దగ్గుల నాగిరెడ్డి తదితరులు సత్యం పార్ధీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు.

## కల్లూరులో కాంగ్రెస్ భారీ ర్యాలి



కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త

రాహుల్ గాంధి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కల్లూరులో సోమవారం భారీ ర్యాలి నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలతో రాహుల్ గాంధి జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్ అంటూ కొత్త నారాయణపురంలోని నాయుడు హోటల్ నుండి కృష్ణా మ్యాంగో మర్చంట్ వరకు భారీ ర్యాలి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం అని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానులను చూరగొన్నారని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని, సోనియాగాంధీ ఆశీర్వాదాలతో తెలంగాణ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇది వెహికల్ పార్కింగ్ ప్లేస్ కాదండి, ఇది బోనకల్ బస్టాండ్

### -కలెక్టర్ ఆదేశాలను అమలు చేయని అధికారులు

బోనకల్ ప్రభాతవార్త:

మండల కేంద్రమైన బోనకల్‌లో గత సంవత్సరం ఆర్వో బ్రిడ్జి కింద ఉన్న అక్రమ కట్టడాలను, బడ్డీలను జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మండల అధికారులు



సమన్వయంతో తొలగించి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే విజయవాడ, జగ్గయ్యపేట,



వైరా, ఖమ్మంలకు వెళ్లే బస్సులను ఈ బ్రిడ్జి కింద రెండు కానాలను బస్టాండు కోసం కేటాయించారు. కానీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఈ రెండు కానాలలో కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలకు పార్కింగ్ స్థలంగా మారింది. ప్రజలకు ఉపయోగపడే స్థానిక ఆర్వోబి బస్టాండ్‌ను స్థానిక అధికారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను కొంతకాలం పరిరక్షించే విధంగా సిబ్బందికి సూచించారు. సంవత్సరం కాలంలో ఒక్కరోజైనా ట్రాఫిక్ నియమ నిబంధనలను అనుసరించే విధానాన్ని ప్రజలకు అవగాహన కలిగించలేదు. ఈ సంవత్సరకాలంలో బస్సు డ్రైవర్లకు వెహికిల్ యజమానులకు అనేకసార్లు ఘర్షణ వాతావరణం నెలకొంది. రెండు రోజుల క్రితం బస్సు డ్రైవర్‌ని కొట్టడం కూడా జరిగింది. అయినా గాని మండల అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఇలా రోజుకు ఒక ఘర్షణ జరుగుతునే ఉంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్



ఆదేశాలను అమలు చేసే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా హరితహారం కార్యక్రమం

బోనకల్ ప్రభాతవార్త:

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం రావినూతల గ్రామంలో రైతు వేదికలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన రైతుబంధు కమిటీ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, గ్రామ శాఖ కన్వీనర్ రైతు షేక్ జానీ, రైతులు వీరపనేని గోపాలరావు, బోయినపల్లి గోపాలకృష్ణ, గ్రామ సెక్రటరీ జొన్నలగడ్డ అశోక్‌కుమార్, మర్రి వీరయ్య, వెంకన్న, జాను నాగేశ్వరావు, లింగమూర్తి మరది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# బీసీ కులవృత్తుల అభివృద్ధి రుణాల ధరఖాస్తు తేదీని పొడిగించాలి

**-టీపీసీసీ సభ్యులు**

**బుడగం శ్రీనివాస్**




*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన బీసీ రుణాల ధరఖాస్తు తేదీని పొడిగింపు కోసం డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించే పథకంలో భాగంగా కులవృత్తులు మీద ఆధారపడి జీవించే ప్రజలకు రుణాలు మంజూరు చేసే పథకం యొక్క ధరఖాస్తు గడువు తేదీ పెంచాలని, ఇప్పటికే ఇంటర్నెట్ చుట్టూ తిరుగుతున్న సర్వర్‌డౌన్ వల్ల చాలామందికి కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో అవ్వక, ధృవీకరణ పత్రాలు అందడం లేదని, కాబట్టి కుల వృత్తుల మీద ఆధారపడి జీవించే వారికి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సహం పూర్తి స్థాయిలో అందాలని, బీసీ కుల వృత్తుల ప్రోత్సాహక రుణాల ధరఖాస్తు గడువు తేదీని జూలై నెల చివరి వరకు పొండించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకున్న భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కుల, ఆదాయ, ధృవీకరణ తక్షణమే మంజూరు చేసి విద్యార్థులను కుల వృత్తుల మీద ఆదారపడి జీవించే వారికి జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుని ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల తిరుపతయ్య, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడాది ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ళ రాము, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ముఖ్య అర్చకులు మృతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ముఖ్య అర్చకులు పొడిచేటి గోపాల కృష్ణమాచార్యులు సోమవారం సాయంత్రం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. రామాలయంలో విధులు నిర్వహించే అర్చకుని మృతికి పట్టణంలోని ప్రముఖులు, ఆలయ సిబ్బంది, వైదిక కమిటీ సంతాపం వ్యక్తం చేశారు.

## హరిత తెలంగాణనే ధ్యేయంగా హరితోత్సవం

**-మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం కూనవరం రోడ్డులో గల పల్లె ప్రకృతి వనంలో గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి విచ్చేసిన మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ .. హరిత తెలంగాణనే లక్ష్యంగా ఈ హరితోత్సవం చేపట్టడం వలన పర్యావరణ పరిరక్షణ సాద్యపడుతుందని, భవిష్యత్తు తరాల వారికి చక్కటి వాతావరణం అందించిన వారమౌతామని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటం విదిగా అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. గత 13 సంవత్సరాల నుండి మొక్కలు నాటటం వంటి పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు బోగాల శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు, లీగల్ అడ్వైజర్ పామరాజు తిరుమలరావు, ఆర్.ఐ.నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరితోత్సవ కార్యక్రమం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల నందు తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా సోమవారం తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ స్వప్న, గ్రామపంచాయతీ ఈవో సమ్మయ్య, మండల మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సాధిక్‌పాషా, 7వ వార్డు మెంబర్ షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, గ్రీన్ భద్రాద్రి మెంబర్ యూ.రాంప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రిన్సిపల్ పీ.వెంకట గీతాజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహూల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కారం శ్రావణ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణితి కృష్ణ మాట్లాడుతూ .. వేళ్ల మీద లెక్క పెట్టగలిగిన ధనవంతుల భారతదేశం ఓ వైపు, కోట్లాది మంది కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, చిరువ్యాపారులుండే దేశం మరోవైపు, ఇప్పుడులా మనకు రెండుగా విడిపోయిన దేశం వద్దు ఒక్కటే భారతదేశం కావాలని, కార్మిక లోకానికి, యువతకు, అన్ని వర్గాలకు ఉపాధి, న్యాయం దొరికే భారతదేశం కావాలని, రెండుగా విడిపోయిన దేశాన్ని ఏకం చేసేందుకు భారత జోడో యాత్ర చేపట్టారన్నారు. భవితరాల ఆశల ప్రధాని అని, రాహూల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షరాలు రేణుక, మండల మహిళ నాయకురాలు కామేశ్వరిచౌదరి, వీణ, మండల నాయకులు ఉండేటి వెంకన్న, రామకృష్ణ, పూర్ణాచారి, మండల కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో హరిత మహోత్సవం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలో సోమవారం హరిత మహోత్సవ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని అంజుపాక గ్రామపంచాయతీ నందు మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేసులక్ష్మీ, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, స్థానిక సర్పంచ్ నాగేంద్రబాబు, మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వం హరిత హారం కార్యక్రమంలో ఇంటింటికి మొక్కలు అందించిందని, పల్లెలు పచ్చదనంతో నిండి కలకలలాడుతున్నాయని వారు అన్నారు. ఈ అలాగే పలు గ్రామపంచాయతీలలో హరిత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ ఎం.రాజేష్, పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుకన్య, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శి కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కులధృవీకరణ పత్రాలు జారీ చేయాలి

**-ఏపీ తరహాలో జీవోను విడుదల చేయాలి**

**-మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పూదోట సూరిబాబు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



కాపు కులస్తులకు మున్నూరు కాపు కులధృవీకరణ పత్రాల జారీ కోసం ఏపీ తరహాలో ప్రత్యేక జీవోను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు కులస్తులతో కలిసి దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్‌కు సోమవారం ఒక వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ .. ఏపీ ప్రభుత్వం రాష్ట్ర విభజన తరువాత కలిసిన చింతూరు, కూనవరం, వీ.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో ఉన్న కాపు కులస్తులందరికి మున్నూరు కాపు బీసీ–బీ సర్టిఫికేట్లు అందజేయాలని, ప్రత్యేక జీవో జారీ చేసిందని, తెలంగాణలో కూడా ఉన్న కాపు కులస్తులందరికి ఏపీ తరహాలో జీవోను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసి కుల సర్టిఫికేట్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కొమ్ము బాలకృష్ణ, సంత్రపల్లి వెంకటేశ్వరరావు, సతివాడ జగదీష్, కొమ్ము జితేందర్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బెల్లకొండ ప్రసాద్ కుటుంబానికి పరామర్శ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు పంచాయతీకి చెందిన బెల్లకొండ ప్రసాద్ సతీమణి బెల్లకొండ లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తాళ్ళూరి పంచాక్షరయ్య, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. లక్ష్మీ చిత్రపటం వద్ద పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లకొండ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి సారిస్తా

## -మధిర ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్




మధిర,జూన్19(ప్రభాతవార్త)

మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, అసాంఘీక కార్యక్రమాల నిర్మూలనలపై ప్రత్యేకదృష్టిసారిస్తామని మధిర పట్టణ ఎస్‌హెచ్‌వోగా సోమవారం బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఐపిఎస్ అధికారి అవినాష్‌కుమార్ వెల్లడించారు. ఆయన మధిర సిఐ ఒడ్డేపల్లి మురళి సమక్షంలో పట్టణ ఎస్ఐ సోమనతీష్‌కుమార్ నుండి ఎస్‌హెచ్‌వో శిక్షణాకాలంలో బాగంగా విధుల బాధ్యతలను చేపట్టారు. ఈయన 3నెలల కాలం కొనసాగనున్నారు. స్టేషన్ విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్‌లు, కానిస్టేబుల్‌లు, మహిళాపిసిలతో ఆయన సమావేశమయ్యారు. ఈయన ఐఐటి రూర్కెలాలో ఇంజనీరింగ్‌పూర్తిచేసి ఉద్యోగబాధ్యతలు చేపట్టిన క్రమంలో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌పై ఉన్న మక్కువతో యుపిఎస్‌సి ద్వారా 2016లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికై డిఎఫ్‌వోగా విధులు నిర్వహించారు. అనంతరం మరో ప్రయత్నంలో ఆయన 2021బ్యాచ్‌లో ఐపిఎస్‌గా ఎంపికయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు చట్టపరిధిలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలన్న తన ఆశయలక్ష్యానికి అనుగుణంగా ఐపిఎస్‌గా ఎంపికకావడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. పారదర్శకమైన విధుల నిర్వహణలో పోలీస్‌శాఖ ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్‌ద్వారా సేవలను అందించేందుకు కృషిచేస్తానన్నారు. అలాగే శాంతిభద్రతల విషయంలోనూ. ఇతర నిషేధిత, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడిచేసేందుకు అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తానన్నారు. ప్రజలు వారి చట్టపరిధిలోని సమస్యలను ఎప్పుడైనా తనదృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు.

# హరితహారం రాష్ట్రానికి పచ్చని మణిహారం



మధిర,జూన్19(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా నేడు రాష్ట్రం పచ్చనిమణిహారంగా మారి పర్యావరణ సమతుల్యంతో వర్షాలు కురుస్తున్నాయని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాలలో బాగంగా సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో బాగంగా కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ బుర్రిసునీత ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో చేపట్టిన అద్భుతకార్యక్రమం హరితహారం అన్నారు. రాష్ట్రవ్యాప్తంఆ ప్రతిఏడాది ప్రతిగ్రామంలో మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా అధికార యంత్రాంగానికి ప్రజాప్రతినిధులకు అప్పగించడం ద్వారా నేడు ఎక్కడ చూసినా చెట్లే కనిపిస్తున్నాయన్నారు. మానవాళిసంక్షేమం, ఆరోగ్యంతో మిళితమైన హరితహారం ప్రతిఒక్కరి బాధ్యతగా నిర్వహించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు. కాగా ప్రతి గ్రామంలో,పట్టణంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో : మధిర మున్సిపాలిటీలో చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్ ప్రారంభించారు. అంబారుపేట గ్రామంలోని వెంచర్‌లలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్‌లు,మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరించిన మదన్‌లాల్

## వల్లాపురం, పాలడుగులో పర్యటించిన బానోతు మదన్‌లాల్

వైరా,జూన్19,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. సోమవారం వైరా మండలం వల్లాపురం, పాలడుగు గ్రామాల్లో ఇంటింటా పర్యటించి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు



సాగారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేసేందుకు ప్రతి గ్రామంలోని చెరువులు నిండుకుండలా ఉండాలని మిషన్ కాకతీయ త్రాగునీరు కోసం మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించే విధంఆ 24 గంటలు కరెంటును సరఫరా చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టులను నిర్మించి తెలంగాణ రాష్ట్రంలో రెండు పంటలు పండేవిధంగా ముందుకు పోతున్నారని, అదేవిధంగా వ్యవసాయ రంగం కోసం రైతు



అప్పులపాలు కాకుండా ఉండేందుకు రైతుబంధు, రైతుభీమా పథకాలను కూడా ప్రవేశపెట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తర్వాత దళితుల అభివృద్ధి కోసం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఆడపిల్ల పెళ్లి చేసేందుకు ఎలాంటి ఇబ్బంది పడకఉండా ఉండేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. కెసిఆర్ కిట్టు, గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడం,



యాదవుల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన మహానుభావుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వృద్ధాప్య పింఛన్‌లను పెంచడం, వికలాంగుల పింఛన్‌లను రూ.4016లు చేయడం దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కరేనని అలాంటి నాయకుడిని మూడోసారి ముఖ్యమంత్రిగా



చేసేందుకు ప్రతిఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు శ్రీనివాసరావు, ఇరుపార్లపు భాస్కర్‌రావు, కోసూరి రమక్రిష్ణ, తూములూరి మురళి, వెల్లుల నారాయణ,మేదూరి రామారావు, నల్లమోతు శ్రీనివాసరావు, కొమ్మినేని గోవిందరావు, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ యాకూబ్‌అలీ, తుమ్మల రాణాప్రతాప్, కొత్తా వెంకటేశ్వరరావు, రాజు, మేదరమెట్ల రాము, కోసూరి రామకృష్ణ, మొండెం క్రిష్ణంరాజు, కిలారి కిరణ్‌కుమార్, నల్లమోతు నర్సింహారావు, యర్రగాని అర్జున్, గుమ్మా నాగయ్య, కారుకొండ బోస్, మదుపల్లి కృష్ణ, ఫ్రాన్సిస్, నల్లగొండ నాని, వడ్డెపురి రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## నేటి మహాధర్నాను జయప్రదం చేయండి :సిపిఎం

మధిర,జూన్19(ప్రభాతవార్త)

మండలంలో ఇల్లు, ఇళ్ళస్థలాలు లేని వారికి స్థలాలను కేటాయించ డంతో వారికి ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాలప్రభాకర్, నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈకార్యక్రమానికి అర్హులైన నిరుపేద లబ్దిదారులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులకు అందచేయాలని, అలాగే ఇండ్లు లేనివారికి ఇండ్లస్థలాల తో పాటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.5లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు డిమాండ్‌చేసారు.

## కాపుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి



మధిర,జూన్19(ప్రభాతవార్త)

రాష్ట్రంలో వెనకబడినవర్గానికి చెందిన మున్నూరుకాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి బడ్జెట్‌లో రూ.5వేలకోట్లు కేటాయించాలని డిమాండ్‌చేస్తూ మధిర కాపుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ జి.కృష్ణకు సోమవారం మధిర నియోజకవర్గ అధ్యక్షుడు ఆళ్ళకృష్ణ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 40లక్షలకుపైగా ఉన్న తమకులానికి చెందిన వారిలో అత్యధికశాతం పేదవర్గాలుగానే జీవనం సాగిస్తున్నారన్నారు. అలాగే ప్రతిజిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా కాపువిద్యార్థులకు హాస్టల్‌ను ఏర్పాటుచేయాలని, ఎంతో మంది నిరుద్యోగ పట్టభద్రులు ఉపాధి అవకాశాలు లేక గ్రామాల్లో కూలీనాలి చేసుకుంటున్నారని, ప్రభుత్వంవిద్యా, ఉపాధి,ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యతను కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగేంద్ర శ్రీనివాస్,శ్రీపాలశెట్టివెంకట్రావ్,తాండ్రతిరుమలరావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో హరితోత్సవం



కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో హరితోత్సవం కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మొక్కలు నాటిన ఎమ్మెల్యే వనమా

*చుంచుపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా స్థాయిల చుంచుపల్లి మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉత్సవాల పార్కును ఒక ఎకరం స్థలంలో వెయ్యి మొక్కలతో ఎమ్మెల్యే వనమా చేతుల మీదుగా మొక్కలు నాటించి పార్కును ప్రారంభించారు. దానికి ఎమ్మెల్యే వనమా నామకరణం చేశారు. వృక్షో రక్షతి రక్షితః మొక్కలు మానవాళికి జీవనాధారం మనం ఎన్ని మొక్కలు నాటితే వర్షాలు మనకి అంత మంచిగా పడతాయని అన్నారు. మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కలెక్టర్ అనుదీప్, పీవో గౌతమ్, జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, మండల ప్రత్యేక అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్, సర్పంచ్ బానోత్ రాందాస్, ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, భూక్యా రాంబాబు, బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు వెంటనే అందించాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్

*చంద్రుగొండ, జూన్ 19 - ప్రభాతవార్త:*



విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా దశాబ్ది ఉత్సవాలు జరుపడం విడ్డూరంగా ఉందని, పాఠశాలలు ప్రారంభమైనా కూడా పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదని, యూనీఫాం కూడా ఇప్పటి వరకు ఇచ్చే పరిస్థితిలో లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందలేదని, ప్రధానంగా మధ్యాహ్న భోజనం కార్మికులు సమ్మెలో ఉంటే విద్యార్థులు భోజనాలు ఇంటి నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొందని, వంట కార్మికులకు తమ వేతనాలు ఇంత వరకు కూడా అందలేదని, దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలలోలన పారిశుధ్య కార్మికులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు పి.పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేసి కొత్తరుణాలు మంజూరు చేయాలి

*చంద్రుగొండ, జూన్ 19 - ప్రభాతవార్త:*



మండలంలోని రైతాంగం ఐదు సంవత్సరాలుగా వ్యవసాయ రుణాలను పొందలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ వ్యవసాయ రుణాలమాఫీ ఇప్పటికీ అమలు చేయకపోవం వల్ల పాత రుణాలు మాఫీకాక, కొత్త రుణాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ నాయకులు అవులూరి రామిరెడినడ, పెద్దిన్ని వేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చంద్రుగొండ తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతుల పంటలకు పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతుల రుణాలను మాఫీ చేసి కొత్తగా రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరారు.

## హరితహారంలో మొక్కలు నాటిన ఎంఈవో

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరా నగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హరితోత్సవం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఎంఈవో ఝుంకీలాల్ పాల్గొని మొక్కలు నాటారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్ ఇన్నయ్య, ఐకె సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాఠశాలకు కూలింగ్‌వాటర్ అందజేత

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 19 - ప్రభాతవార్త:*




ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో చుంచుపల్లి హైస్కూల్ విద్యార్థుల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో హెచ్ఎం వసంతలక్ష్మీ అధ్యక్షతన చల్లని తాగునీటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్లపోతు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... పాఠశాలలు పున: ప్రారంభమైన తర్వాత మండే ఎండల్లో విద్యార్థులు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వారికి ఈ రోజు నుంచి ఎండ తీవ్రత తగ్గే వరకు చల్లని మంచినీటిని అందజేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి, లగడపాటి రమేష్‌చంద్, కొయ్యడ నగేష్, కూరా శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రత్నకుమార్, వసంత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా హరితహారం

### - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

*పాల్వంచ, జూన్ 19 - ప్రభాతవార్త:* మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని, పర్యావరణాన్ని పరిరక్షించడం ధ్యేయంగా హరితహారానికి సృష్టికర్త సీఎం కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన కో ఆపరేటివ్ సొసైటీ, పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎంపీపీ మడివి సరస్వతి, సర్పంచ్ బానోత్ రాజా, సీడీపీవో కనకదుర్గ, ఎంపీవో నారాయణ, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, సీఈవో లక్ష్మీనారాయణ, ఏపీవో రాంబాబు, రంగా, హెచ్ఎం అరుణ, సోమ్లా, శ్రీరాములు, లక్ష్మీ, మాలోత్ కోటి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*



దేశానికి కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తామని, ప్రధానిగా రాహుల్‌గాంధీ ఎన్నికవుతారని అన్నారు. భారత దేశానికి సేవ చేసిన గొప్ప కుటుంబం నుంచి వచ్చిన నిగర్వి, పోరాట యోధుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు. విష రాజకీయాలతో నిండిన ప్రస్తుత దేశ, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనను ఎండగడుతూ దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం చేస్తూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్రను చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, త్యాగరాజన్, జలీల్, గిన్నారపు నాగేందర్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో హరితహారం

*కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెం 16వ వార్డు గవర్నమెంట్ స్కూల్‌లో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జరీనా, పాషా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో హరితహారం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 19 - ప్రభాతవార్త:* దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రామవరం 12వ వార్డులో కొత్తగా నిర్మిస్తున్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపరింటెండెంట్ జానయ్య, సిబ్బంది, సొసైటీ చైర్మన్ రాజయ్యగౌడ్, చైర్‌పర్సన్ బత్తుల సురేష్, కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మీ, రాజుఏగౌడ్, వెంకన్నగౌడ్, రవిగౌడ్‌ల సమక్షంలో మొక్కలు నాటారు.

# సింగరేణి భవన్‌లో హరితోత్సవం

## - పాల్గొన్న డైరెక్టర్ (పా) బలరాం



కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త: ప్రతీ మనిషి కనీసం మూడు మొక్కలు నాటాలని, జీవుల మనుగడ కోసం, పుడమి భవిత కోసం ప్రతీ వ్యక్తి కనీసం మూడు మొక్కలు నాటి వాటిని పెంచాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) బలరాం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశం మేరకు సంస్థ వ్యాప్తంగా సోమవారం హరితోత్సవాన్ని సంస్థ వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి ప్రసంగించారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో చేపట్టిన హరితహారం ప్రపంచంలోనే అతిపెద్ద పర్యావరణహిత కార్యక్రమం అని, ఆయన స్ఫూర్తిగా ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పచ్చదనంపై అవగాహన కల్పించిందన్నారు. హరితహారం వల్ల తెలంగాణ రాష్ట్రంలో గణనీయంగా అడవుల అభివృద్ధి జరగడం చాలా గొప్ప విషయం అన్నారు. సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు హరితహారంలో భాగంగా గత 8 సంవత్సరాల్లో 5.71 కోట్ల మొక్కలను నాటామన్నారు. సింగరేణి చేపట్టిన హరితహారం సత్ఫలితాన్ని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కో ఆరినడనేషన్ సురేష్, అడ్వైజర్ మైనింగ్ డీఎస్ ప్రసాద్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్వీ రాజశేఖర్‌రావు, అడ్మినిస్ట్రేటీవ్ మేనేజర్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా నుంచి బదిలీపై కార్పొరేట్ జీఎం సీపీపీగా వెళ్తున్న జీఎం జక్కం రమేష్‌ను సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, కిష్టారం ఓసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగులు, యూనియన్ నాయకులు, అధికారులు అందరూ ఆయనకు శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారీ, కిష్టారం ఓసీ పీవో నరసింహారావు, పీఈ లక్ష్మణహూర్తి, రమణారావు, మేనేజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామంలో మండల మైనార్టీ అధ్యక్షులు అంజుమ్ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదలపెన్నిధి ప్రజానాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి ముందుగా రాహుల్ గాంధీ జన్మదిన కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ అని కొనియాడారు. హాత్‌సే హాత్ జోడో అభియాన్ యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి యాత్ర ద్వారా ప్రజలను ఏకం చేశారన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ, మాజీ సర్పంచ్ సున్నం రాజేశ్వరరావు, భూక్యా అమర్‌సింగ్, భిక్షం, వెంకటమ్మ, రమణ, సున్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హరితోత్సవ దినోత్సవం

ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం మండలవ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ గర్ల్స్ స్కూల్, జూనియర్ కళాశాల ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీ మెహరామణి, సర్పంచ్ బీబినేని భద్రం, ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సునీత, డీఆర్‌వో రాథోడ్‌లు కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయా పంచాయతీల్లో సర్పంచ్‌లు పల్లెప్రకృతి వనాల వద్ద ప్రదర్శనలు చేసి మొక్కలు నాటి హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారంతో గ్రామాల్లో పల్లెలు పచ్చదనాన్ని సంతరించుకున్నాయని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఫారెస్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

పాల్వంచ, జూన్ 19 - ప్రభాతవార్త:



భావిభారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌ను పంచారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... భారత దేశానికి సేవ చేసిన గొప్ప కుటుంబం నుంచి వచ్చిన నిగర్వి, పోరాట యోధుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు. విష రాజకీయాలతో నిండిన ప్రస్తుత దేశ, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనను ఎండగడుతూ దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం చేస్తూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుధీర్ఘ పాదయాత్రను చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. అనంతరం రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జలీల్, నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, చాంద్‌పాషా, పైడిపల్లి మనోహర్ రావు, ఓబీసీ మండల అధ్యక్షుడు కట్టా సోమయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:



సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జీఎం పర్సనల్ బసవయ్య అన్నారు. హెడ్డాఫీస్ లాన్, స్టేజ్, ప్రాంగణం పరిశీలించారు. డైరెక్టర్లు బలరాం, సత్యనారాయణరావు, ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, నిష్ణాతులైన గురువులచే యోగాసనాలు నేర్పించడం జరుగుతుందని, అధికారులు, ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, డీవైపీఎంలు, డీవైఎస్ఈ సివిల్, పీఏ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన డైరెక్టర్లు

కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో హరితహారంలో భాగంగా డైరెక్టర్లు ఆపరేషన్స్ ఎన్వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడ్డిలు మొక్కలు నాటారు. జీకేవోసీలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే హరితహారంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, జీకేవోసీ పీవో శ్రీరమేష్, ఏఎస్‌వో వెంకటేశ్వరరావు, జీకేవోసీ మేనేజర్ మురళి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జీఎంకు ఘన స్వాగతం

కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త: ఇటీవల జరిగిన జీఎంల బదిలీల్లో భాగంగా ఇల్లెందు ఏరియా నుంచి సింగరేణి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన జీఎం శాలెంరాజును టీబీజీకేఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, జోసెఫ్, భీముడు, సూరిబాబు, రమణ, గురుస్వామి, కృష్ణ, షరీఫ్‌లు పాల్గొన్నారు.



# అడవుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**- సెంట్రల్ పార్కులో హరితహారం**

**- మొక్కలు నాటిన విప్ రేగా కాంతారావు**

**- పాల్గొన్న ఎమ్మెల్యేలు వనమా, హరిప్రియ, మెచ్చ, కలెక్టర్, ఐటీడీఏ పీవో**



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:*

అడవుల పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్కులో నిర్వహించిన తెలంగాణ హరితోత్స వం కార్యక్రమంలో ఆయ న పాల్గొన్నా రు. అడవుల పెంపకానికి ప్రజా ప్రతినిధు లు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాలొనగని తరిగిపోయిన అటవీ సంపదను పునరుద్దరించేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు చెప్పారు. వన్యప్రాణులను చూసేందుకు జూ పార్కులకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని, ఆ స్థితి నుంచి నేడు అడవుల్లో వన్య మృగాలు సంచరించే స్థాయికి చేరుకున్నాయని అన్నారు. హరిత విప్లవం ప్రారంభమైనదో అడవి సంపద మళ్లీ పెరిగి మన ప్రాంతాల్లో వన్యప్రాణులు సంచరిస్తున్నాయని అన్నారు. మానవుని మనుగడ అడవి మీద ఆధారపడి ఉందని, అడవులు లేకపోతే మానవ మనుగడ లేదని అన్నారు. మళ్లీ తిరిగి హరితవనాలు సృష్టించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో రహదారుల పక్కన అడవుల్లో మొక్కలు పెంచుతున్నామని, జిల్లాఓ రహదారులు ఎక్కడ చూసినా పచ్చదనంతో ఆహ్లాదకరంగా తయారయ్యాయని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ... పల్లె, పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు ద్వారా చెట్లను నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. మొక్కలు పెంచే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందని, భావితరాలకు మనకు రాబోయే తరాలకు మంచి ఆరోగ్య సంపాదన అందించాలని సీఎం కేసీఆర్ భావితరాల కోసం కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే ఫారెస్టు డిపార్ట్‌మెంట్ మాత్రమే కాకుండా యావత్ ప్రకృతి సంపదలు కాపాడుతున్నటువంటి డిపార్ట్‌మెంట్‌గా మన ముందు ఉంచినటువంటిఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రజలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం ఒక మహా అద్భుతమైన పథకం అని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చదనంతో ఆహ్లాదకరంగా తయారైందని అన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమానికి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు చేపట్టిన హరితహారం కార్యక్రమం ఒక మహా అద్భుతమైన పథకం అని అన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ... అటవీ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, చెట్ల ప్రాముఖ్యతను గమనించి చెట్లను కాపాడేందుకు ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోడు సమస్యై పరిష్కారానికి ఒక సంవత్సరం పాటు కఠోరమైనటువంటి కృషి చేశామని, సహకారం అందించినటువంటి అటవీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కల సంరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి లక్ష్మణ్ రంజిత్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎంపీపీ భూక్యా సోనా, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## తెలంగాణను అప్పుల పాలు చేసిన కేసీఆర్

**-కేంద్ర మంత్రి బీ.ఎల్.వర్మ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, రాష్ట్ర విభజన నాటికి తెలంగాణ రాష్ట్రం రూ.60 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉందని, రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్ల పరిపాలనలో రూ.5లక్షల కోట్లు అప్పులు పాలు చేసిందని, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార శాఖ మంత్రి బీ.ఎల్.వర్మ ఆరోపించారు. సోమవారం జన్ సంపత్, అభియాన్‌లో భాగంగా భద్రాచలం అసెంబ్లీ స్థాయి బీజేపీ కార్యకర్తల అనుబంధ మోర్చాలకు దిశానిర్దేశం చేసేందుకు స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిధులను దారి మళ్లించి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వమే పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, జంధన్‌యోధన, జనని సురక్ష యోజన లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. దేశ ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వం కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజేపీ జెండా ఎగరడం ఖాయమని, ఇక్కడ ఏర్పడ బోయేది బిజేపీ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహారా, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇంకెప్పుడు ఇస్తారు

**- తెలంగాణలో హరితహారం పచ్చి మోసం**

**- జనాలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:*

తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరుతో గత 18 రోజులుగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండాప్రజల సొమ్ముతో విచ్చలవిడిగా కార్యక్రమాలు చేస్తూ టైంపాస్ చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో హరితహారం అంటూ హడావుడి చేస్తున్నారని, అసలు ఈ హరితహారం ఎందుకు చేస్తున్నారో ప్రజలకు ఖచ్చితంగా చెప్పాలన్నారు. రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలిస్తామని మాఈ ఇచ్చి సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లుగా పోడు భూములకు పట్టాలు ఇచ్చేంత తీరిక లేకుండా కాలం వెళ్లదీశారని ఎద్దేవ చేశారు. అడవిని నమ్ముకొని జీవనం సాగించే ఆదివాసీ బిడ్డలు పోడు చేసుకొని జీవిస్తుంటే వారికి మాత్రం హద్దులంటూ అటవీ భూమి అంటూ వారిని వేదింపులకు గురి చేస్తున్నారని, తప్పుడు కేసులు భరించి వారిని పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, బురికి నౌతన్, వంశీలు పాల్గొన్నారు.



**ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటి**

# భావితరాలకు బాసటగా నిలవాలి

**- ధన్బాద్‌లో హరితోత్సవం**

**- మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్**

*చుంచుపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:*

హరిత తెలంగాణనే సీఎం కేసీఆర్ లక్ష్యం అని, ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటి భావితరాలకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ధన్బాఆద్ పంచాయతీలో హరితహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మొక్కలు నాటారు. కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, డీఎఫ్‌వో రంజిత్ నాయక్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. వనమా



రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ చైర్మన్ దామోదర్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌వో అబ్బయ్య, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, ఎఫ్ఆర్‌వో ఉమ, జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో హరితోత్సవం

**- మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 19 - ప్రభాతవార్త:*




రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు నిండి పదవ సంవత్స రంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ హరితోత్స వం కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్‌లు మొక్కలు నాటారు. రామవరంలోని పాత రామచంద్ర జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కమిషనర్ రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల బదిలీలపై సమీక్షించిన డైరెక్టర్లు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 19 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో ఈపీ ఆపరేటర్లు బదిలీలపై డైరెక్టర్లు వెంకటేశ్వరరెడ్డి, ఎన్‌కేవీ శ్రీనివాస్‌లు సమీక్షించారు. ఇల్లెందు, శ్రీరాంపూర్ ఈపీ ఆపరేటర్ల బదిలీల విషయంలో మాట్లాడారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, జీకేవోసీ నుంచి మణుగూరుకు బదిలీ చేయవద్దని, సత్తుపల్లిలోనే సర్దుబాటు చేపించాలని అన్నారు. వీకేవోసీ పర్మిషన్ త్వరగా వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, ఏనుగు రవీందర్‌రెడినడ, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.



# మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని హరితహారం దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం ఎల్.బీ.నగర్‌లోని ఎన్ఎస్‌పీ కెనాల్ వాల్క్‌వే గట్టు పొడువునా నాట తలపెట్టిన 5వేల మొక్కల కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మేయర్ పూనుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీసు కమీషనర్ విష్ణు ఎస్.వారియర్‌లు మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం వెలుగుమట్ల ఫారెస్టు నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ .. కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం వల్ల 6 శాతం అడువుల శాతం పెరిగిందన్నారు.



కెనడలో ప్రతి మనిషికి 8,953, రష్యా 4,461, ఆస్ట్రేలియా 3,266, బ్రెజిల్ 1,494, యూనైటెడ్ స్టేట్స్ 716, ప్రాన్స్ 182,యూకే 47 ప్రపంచ వ్యాప్తంగా సగటున ప్రతి మనిషికి 422 ఉన్నాయన్నారు. ఈ సృష్టికి జీవనాధారం అని గుర్తించిన ముఖ్యమంత్రి కేసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ప్రతి ఏడాది ప్రతి ఒక్క పౌరులను భాగస్వాములను చేసి ఇప్పటికే కొన్ని కోట్ల మొక్కలు విజయవంతంగా నాటారని పేర్కొన్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వం సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచాయని, ఇలా రాష్ట్రమంతటా పచ్చదనం వెల్లి విరియాలంటే తెలంగాణకు హరితహారం నిరంతరం ప్రక్రియలా కొనసాగాలని పేర్కొన్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ మన జీవన విధానంలో భాగం కావాలని, ఇప్పటి దాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 14,864 నర్సరీలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, కార్పొరేటర్‌లు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.




## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు

### -మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వీయ పర్యవేక్షణలో నిర్మితమైన పరిపాలనా సౌధం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని మంత్రుల ఛాంబర్ నందు రవాణా శాఖ నూతన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి ఖమ్మం నగర మున్సిపల్ మేయర్ పునుకొల్లు నీరజ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు వెజిటీరియన్ 2కే రన్

### అడిషనల్ డీసీపి బోష్ చే 2కే రన్ ప్రారంభం

ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవరం సందర్భంగా "శాకాహారం యోగాకి మొదటి మెట్టు" అనే నినాదంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శాకాహారిగా మారాలనే ఉద్దేశంతో ఖమ్మంలో నేడు 2 కే రన్ నిర్వహిస్తున్నట్లు నేషనల్ వెటిజీరియన్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు ఆచార్య శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "మాంసాహారం మనిషి ఆహారం కాదని, శాకాహారం మాత్రమే మానవుల ఆహారమని, సకల రో గాలకు, సకల ప్రకృతి వైపరిత్యాలకు జంతు హింసే కారణమని ఆయన అన్నారు. మాంసాహారం మనిషిని మానసికంగా ప్రభావితం చేసి హింసకు దారితీస్తుందన్నారు. ఈ విషయాన్ని గమనించి అందరూ శాకాహారులుగా మారాలని వెజిటీరియన్ 2కే రన్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నేషనల్ వెజిటీరియన్ మూవ్మెంట్ పిఎస్ఎమ్ సంయుక్త నిర్వహణలో వివిధ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అడిషనల్ డీసీపీ బోష్ హాజరువుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ ఉచితంగా టీ షర్ట్స్, అల్పాహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దివ్య శ్రీనివాస్,, వెంకన్న, కోటేశ్వరరావు, సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలోని 25,25 డివిజన్‌లోని గాంధీ పార్క్ నుండి డాక్టర్ విజయలక్ష్మి హస్పిటల్ వరకు బీటీ రోడ్డు వేయుటకు వెట్ మిక్స్ వేసి 20 రోజులు అయినప్పటికి బీటీ రోడ్డు వేయకపోవడం వల్ల దుమ్ము దూళితో ఇంటి, షాపుల యజమానులు వివిధ పనుల కోసం కమాన్ బజార్, కస్పా బజార్, బస్టాండ్, రైల్వేస్టేషన్‌కు వెళ్ళే పాదాచారులు, ద్విచక్రవాహనదారులు, ఆటో ప్రయాణికులు, ప్రజల తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని, ఒకవైపు వేవికాలం కావడంతో వెట్‌మిక్స్ పైన నీటితో కూరింగ్ చేయకపోవడం వలన దుమ్ముతోటి స్థానికంగా ఉండే ప్రజలు ఇండ్లలో, షాపులలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు, వయస్సుపై బడిన వారు తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నారని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డేబోయిన నర్సింహారావు, 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ తెలియజేస్తూ వెంటనే మేయర్, సంబంధిత కార్పొరేటర్, సుడా చైర్మన్ తక్షణమే స్పందించి బీటీ రోడ్డు వేయించి ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ తరుపున విజ్ఞప్తి చేశారు.

## సుడా చైర్మన్ 3వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం సుడా చైర్మన్‌గా బచ్చు విజయ్‌కుమార్ మూడు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం అడుగు పెడుతున్న శుభపరణ్యంలో బైపాస్ రోడ్ దొరపల్లి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి అభినందించి మాట్లాడుతూ.. సుడా వచ్చిన కానుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, భూములు గాని పేదలు గాని ఎంతో ఉపయోగపడిందని, సుడా వల్ల లాభమే గాని నష్టం లేదని అన్నారు. అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ పోతూ ప్రజల మనలను పొందిన సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌ను శాలవతో సత్కరించి, వారితో ఉన్న అనుభూతిని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుడా డైరెక్టర్లు, రియల్ ఎస్టేట్ సభ్యులు, బిల్లర్ అసోసియేషన్ సభ్యులు, టీఎన్జీఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు

### సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్వరలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకు అవసరమైన సామాగ్రి వచ్చిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రాంప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని రకాల మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు 400 మంది వోపీ వస్తుందన్నారు. వడదెబ్బ కేసులు ఐదు నుండి ఆరు వరకు రోజు కేసులు వస్తున్నాయన్నారు. ఇన్ పేషంట్స్ 50 మంది వరకు ఉంటున్నారని అన్నారు. అందరికి అన్ని రకాల వైద్య సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. కరకగూడెం, పినపాక, మణుగూరు మండలాల నుండి ఇటీవల డెంగ్యూ కేసులు వచ్చాయని అవసరమైన వైద్య సేవలు అందజేశామని అన్నారు. అన్ని మండలాల నుండి డెలివరీలు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఎక్కువ శాతం నార్మల్ డెలివరీలు ఉంటున్నాయని, కొన్ని మాత్రమే ఆపరేషన్లు చేయాల్సి వస్తుందన్నారు. ఇటీవల గర్భసంచి ఆపరేషన్లు 6, ఎర్నియా 2, వరిబుజం తదితర ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. ఆర్థోపెటిక్ రిక్రూట్‌మెంట్ అవసరం ఉందన్నారు. ఎక్స్ రే టెక్నీషియన్ కూడా అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా అధికారులు చేస్తున్నారన్నారు. ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు ఎనస్తీషియా, ఒక జనరల్ సర్జన్, ఒక ఈఎన్‌టీ, ఒక ఆర్థోపెటిక్, ఒక డెంటల్ డాక్టర్లుతోపాటు మరో ఐదుగురు ఎంబీబీఎస్ వైద్యులు వైద్య సేవలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసి విద్యాసంబురాలా ..?

### -టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో విద్యా సంబరాలను నిర్వహించడం విడ్డూరంగా ఉందని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా శాఖ వర్చువల్‌గా జూమ్ యాప్ ద్వారా బి.రాజు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిధిగా పి.నాగిరెడ్డి పాల్గొని, మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు ఏవియు నేటీకి పరిష్కరించబడకపోగా మరికొన్ని సమస్యలు తోడయ్యాయని, పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టుగా విద్యారంగం ఉపాధ్యాయుల పరిస్థితి ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ ఆర్థిక బిల్లులను చెల్లించకుండా వారిని ఆర్థికంగా ఎదగకుండా చేయడం లాంటి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సరి చేసుకోవాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి పథకం ద్వారా సంవత్సరానికి ఒక వెయ్యి పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం 26 వేల పాఠవాలలకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో లెక్కలేసుకోవాలని, మౌలిక సదుపాయాల కంటే ముందుగా ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పాలక ప్రభుత్వంలో విద్యారంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు కష్టనష్టాలను ఉపాధ్యాయులు మునిపంటి కింద అదిమి పెట్టుకుని భరిస్తూ నిజాయితీగా తమ తమ విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో బి.రాజు, జి.హరిలాల్, ఎం.రామాచారి, పి.శ్రీనివాసరావు, జె.రాంబాబు, బి.రమేష్, పి.గంగరాజు, డి.ఉమాదేవి, బి.బాలు, ఎస్.కృష్ణబాబు, కె.మాధవరెడ్డిలు పాల్గొన్నారు.




## కొత్త మెనుకు బడ్జెట్ పెంచాలి

**-తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:*




రాష్ట్ర ముఖ్యమంత్రి 2022 మార్చిలో అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారని అప్పటి నుండి ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, కొత్త మెను బడ్జెట్ పెంచాలని, పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు అనంతరం ఎంఈవో కార్యాలంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సారమ్మ, నాగమ్మ, పద్మ, సరోజిన, అరుణ, ముణెమ్మ, శైలజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లియో అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లియో ఇంటర్నేషనల్ అప్రిసియేషన్ అవార్డు లభించింది. విద్యార్థులను సేవా కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లియో క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ లయన్స్ క్లబ్‌లో నిర్వహించిన లియో మల్టిబుల్ 320 అవార్డులు భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరుకు అప్రిసియేషన్ అవార్డు అందించడం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ కళాశాల లియో క్లబ్ తరుపున అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులను చైతన్య వంతుల్ని చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు ఆయన తెలిపారు.

## కొత్తకొండాపురం తాగునీటి సమస్య పరిష్కరించాలి

**-మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు ఇఫ్టూ ఆధ్వర్యంలో వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:*



కొత్తకొండా పురం త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం మణుగూరు మున్సిపల్ కమిష నర్ ఉమామహేశ్వరరావుకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీనాసర్ పాషా, నాగస్వరూప, నర్సింహారావు, పిచ్చమ్మ, నర్సమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలు పరిరక్షించే నేస్తాలు

**-మణుగూరు ఏరియా హరితోత్సవంలో జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:*




వృక్షాలు ఆరోగ్యాన్ని పరిరక్షించే నేస్తాలు అని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పచ్చదనం ఎక్కడ ఉంటే అక్కడ అహ్లాదం, ఆనందం, ఆరోగ్యం ఉంటుందన్నారు. అడవులు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలుత ఆయన మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, సలగల రమేష్, మధన్‌నాయక్, కె.వెంకట్రావ్, నర్సి రెడ్డి, టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-మణుగూరు తహసీల్దార్‌కు మున్నూరు కాపు సంఘం వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:*



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, వలసాల వెంకటరామారావు, ఊట్కూరు సత్యనారాయణ, మీసాల దుర్గారావు, పోట్ల ముత్తయ్య, బత్తిని రామచందర్, మేడ నాగేశ్వరరావు, దాచేపల్లి శ్రీనివాస్, హనుమంతరావు, మిరియా భాస్కర్, సీతారాములు, ఎస్వీనాయుడు, సత్యనారాయణ, రంజిత్, శరణ్, సురేందర్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21,22న ఇంటర్ ఎథిక్స్,ఎన్విరాన్మెంట్ పరీక్షలు

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*



అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యనభ్యసించి ఎథిక్స్ మరియు ఎన్విరాన్మెంట్ పరీక్షలు రాయని విద్యార్థులకు ఈ నెల 21,22న పరీక్షలు నిర్వహించబ డతాయని కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ తెలిపారు.గతంలో ఈ సబ్జెక్టులలో ఫెయిల్/హాజరు కాని విద్యార్థులు కళాశాలలో హాల్ టికెట్ తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## లక్షరూపాయల రుణాలు మున్నూరు కాపులకు వర్తింపజేయాలి

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*

రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బీసీలకు లక్ష రూపాయల రుణాలు మున్నూరుకాపులకు వర్తింపజేయాలని సంఘం రాష్ట్రకమిటి పిలుపుమేరకు సోమవారం మండలకమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధానంగా అర్హులైన మున్నూరుకాపులకు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని,కుల సర్టిఫికెట్ నోటరీ లేకుండా జారీ చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు,సభ్యులు ఆసా శ్రీనివాసరావు,ఊసా అనిల్,నల్లపాటి సత్యనారాయణ,ఆవుల రవి,పర్వత నరేష్ వున్నారు.

## హరితహారంకు విశేషస్పందన

**-వేలాదిగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు,అధికారులు**

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి (ప్రస్తుతం అనుభవిస్తున్న వేడిమికి కాబోలు) ప్రజాప్రతినిధులు,అధికారులు అనూహ్యంగా స్పందించారు.మండలంలోని 24గ్రామపంచాయతీలలోని పల్లెప్రకృతి వనాలలో, బృహత్ పల్లెప్రకృతి వనాలలో,అటవీశాఖ ఆధ్వర్యంలో విరివిగా మొక్కలు నాటారు. మొండికుంట బృహత్ పల్లెప్రకృతి వనంలో మండల ప్రత్యేక అధికారి బానోత్ వీరన్న, సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో 250మొక్కలు నాటారు. రామచంద్రాపురంలోని బృహత్ పల్లెప్రకృతి వనంలో ఎంపీడీఓ వరప్రసాద్,ఏపీఓ సీతారామయ్య, సర్పంచ్ కాకా అశోక్ ఆధ్వర్యంలో 100మొక్కలు,మరియు మణుగూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు రామ్మూర్తి,రాజేష్ మండల గౌడసంఘం అధ్యక్షులు అందెం గంగరాజు ఆధ్వర్యంలో గౌడ సోదరులకు ఉపయోగపడే ఈత, ఖర్జూర 100మొక్కలు నాటారు.ప్రభుత్వ కార్యాలయాలలో,పాఠశాలల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో 500మొక్కలు నాటారు.వాతావరణం చల్లబడ్డాక,వర్షాలు ప్రారంభమయ్యాక మండలవ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటనున్నట్లు ఇంచార్జ్ రేంజర్ ద్వాలియా తెలిపారు. హరితహారం కార్యక్రమం విజయవంతం అనిపించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు వాటిని సంరక్షించడంలో ఎంతమేరకు శ్రద్ధ వహిస్తారనేది వేచి చూడాల్సిందే.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన డీబీసీడీఓ

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*

మండలకేంద్రంలోని బీసీ హాస్టల్‌ను సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌వార్డెన్ టి.వి నర్సింహారావును హాస్టల్‌లో వున్న విద్యార్థుల సంఖ్య,వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ భవనాన్ని,విద్యార్థులు పడుకునే గదులను,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా హాస్టల్ ప్రాంగణంలో మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని తెలిపారు. హాస్టల్ సిబ్బంది రమేష్,రాజారెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశం ముందుకెళ్తుంది

## - కేంద్ర మంత్రి బీఎల్ వర్మ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : కేంద్రంలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశం ముందుకు పోతుందని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖా సహాయ మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ఇల్లెందు నియోజకవర్గ స్థాయి భారతీయ జనతా పార్టీ అనుబంధ మోర్చాల సమ్మేళనం పట్టణంలోని రాందేవ్‌బాబా మందిర ఆవరణంలో సోమవారం జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని తొమ్మిదేళ్ల పాలనపై జరుగుతున్న మహాజన సంపర్క అభియాన్‌లో భాగంగా జరిగిన కార్యక్రమంలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి, సంక్షేమ



పథకాలతో దేశం ముందుకెళ్తుందన్నారు. జాతీయ రహదారుల విస్తరణ వేగవంతంమైందని, పదేళ్ల కాలంలో ఎక్కడ మత ఘర్షణలు జరగలేదని, ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ విధానాలు విఫలమై మోదీ విధానాలను అనుసరిస్తున్నారని తెలిపారు. ఇందుకు భిన్నంగా వ్యవహరించిన రెండు దేశాలు పాకిస్తాన్, శ్రీలంక అన్నమో రామచంద్రా అంటున్నాయని వివరించారు. ఇది గమనించకుండా దేశంలోని, అవినీతి కుటుంబ పార్టీలు, ప్రజల రక్తం తాగడానికి మరిగిన కొందరు అదే పనిగా మోదీని విమర్శించడం శోచనీయమన్నారు. మోదీ నాయకత్వంలోని భారత్ విశ్వగురువుగా విళసిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, జిల్లా ఇన్‌ఛార్జి ఏనుగుల రాకేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ గోపీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రామచందర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, విమలైన్ మురళీకృష్ణ, రజత్, కామేపల్లి మండల అధ్యక్షులు రామచందర్‌నాయక్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణగా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త : స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం అనే గొప్ప కార్యక్రమం చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మార్చారని ఇల్లెందు ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇల్లెందు మునసిపాలిటీ 16వ వార్డు జూనియర్ కళాశాల, 10వ వార్డులోని ప్రభుత్వ వైద్యశాల, సుభాష్‌నగర్ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడితేనే



మానవాళికి మనుగడ సాధ్యమౌతుందని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పల్లెలు పచ్చగా పరిశుభ్రంగా మారాలని, ప్రతి ఒక్కరూ కనీసం ఆరు మొక్కలైనా నాటాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాలు పచ్చగా పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్కలు నాటినట్లైతే గ్రామం పూర్తిగా పచ్చదనంతో నిండి పోతుందని దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలన్నారు. తెలంగాణకు మణిహారం హరితహారమని, కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలి, పార్టీ అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, సీహెచ్‌సీ సూపరిండెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారి గుగులోత్ నాగేశ్వరరావు, డీఈఆర్వో సాల్మన్‌రాజ్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, ఎంపీటీసీ శీలం ఉమా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణిలో హరితోత్సవం

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా హరితోత్సవం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇల్లెందు ఏరియాలో జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కాలుష్యం అధికమవుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణహిత రాష్ట్రంగా ఉండటానికి పాటుపడాలని, సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఏటా కోట్ల మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంలో ఎంతో కృషి



చేస్తుందని, మొక్కలు మానవాళి మనుగడకు దోహదపడతాయని, సింగరేణి సంస్థ ఓబీ డంపింగ్ యార్డులపై మొక్కలు నాటి తమ వంతు పర్యావరణాన్ని కాపాడటంలో ఎప్పుడు ముందు ఉంటుందని, కావున ఉద్యోగులు తమ పరిధిలోని ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి వాటి పరిరక్షించాలని కోరారు. అనంతరం మొక్కలు నాటారు. జేకే ఓసీ వ్యూ పాయింట్ నుంచి జేకే ఓసీలోని పని ప్రదేశాలను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ వెలికితీత వివరాలను ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఈఈ గిరిధరరావు, ప్రాజెక్టు అధికార వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏరియా పర్యావరణ అధికారి ధనుంజయరెడ్డి, మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, అధికారులు కిషన్, వెంకటేశ్వర్లు, డీవైపీఎం శ్రీహరి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

టేకులపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ నాయకుడు ఎఐసిసి మాజి అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు భూక్య దేవానాయక్ మాట్లాడారు.రాబోయే రోజుల్లో కాబోయే ప్రధాన



మంత్రిగా ఈ దేశానికి రాహుల్‌గాంధీని చూడాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడాలని కోరారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని రానున్న రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ రసమళ్ల నరసయ్య, మండల ఉపాధ్యాక్షులు వీసం శ్రీనివాసరావు, ప్రసాద్, ఇల్లందు నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ నవీన్‌కుమార్, మండల జనరల్ సెక్రటరీ భూక్య ధర్మ, ఎస్టీసెల్ మండల అద్యక్షులు బానోత్ సరిలాల్ పాల్గొన్నారు.

## బోసురాజుని కలిసిన ప్రవీణ్‌నాయక్

**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** ఏఐసీసీ సెక్రటరీ తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్ ఎన్‌ఎస్‌బోసురాజుని కర్ణాటక రాయచూర్‌లోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ కేబినెట్ మంత్రిగా నియమితులైనందుకు వారికి కామేపల్లి జడ్పీటీసీ సభ్యుడు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.






## ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్‌గా జాన్ ఆనంద్ సోమవారం జీఎం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఏరియా ఉన్నతాధికారులు ఉద్యోగులు ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. నూతన జీఎం మాట్లాడు



తూ ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీరిస్తున్నానని, సింగరేణికి పుట్టినిళ్లైన ఇల్లెందుకు జీఎంగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి, రవాణాకు నిర్ధేశించిన దానికంటే అత్యధికంగా సాధించడానికి కృషి చేస్తామని, నూతన జేకే ఓసీ ప్రారంభించి ఇల్లెందు ఏరియాకు పూర్వ వైభవం తీసుకు వస్తానని తెలిపారు. అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం ఈఈ గిరిధరరావు, ప్రాజెక్టు అధికారులు వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, జీఎం కార్యాలయ విభాగాల అధిపతులు జీవీ మోహన్‌రావు, వెంకటరామచంద్ర, విజయఖేఖర్ బాబు, ఆనంద్, క్రిష్టపర్, బాలాజినాయుడు, సుధాకర్, యూసఫ్, మహేశ్వర్, డాక్టర్ మల్లారెడ్డి, శ్రీహరి, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు, కుటుంబ సభ్యులు భద్రతపై అవగాహన

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే - 5 ఉపరితల గని సేఫ్టీ కమిటీ సభ్యులు గడప గడపకు భద్రత అనే నినాదంతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జేకే-5 ఉపరదితల గని సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించినకార్యక్రమంలో జేకే కాలనీలో నివాసం ఉంటున్నటువంటు ఎంవీ డ్రైవర్ శ్రీనివాస్, ఫిట్టర్ ప్రణయ్‌ల ఇళ్లకు వెళ్లి వారికి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో భద్రత అనేది ఎంత ముఖ్యమో వివరించారు. భద్రత అనేది విధుల వద్దే కాకుండా ఇంటి వద్ద నుంచి డ్యూటీకి బయలుదేరి మరల డ్యూటీ అనంతరం ఇంటికి క్షేమంగా చేరుట అని, బండిపై ప్రయాణిస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పనిసరిగా డాక్టర్ల సూచించిన మాత్రలను తూచా తప్పకుండా వాడాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వీలైనంత వరకు ఎండలో తిరగకుండా ఉండాలని, ఓఆర్ఎస్, నీరు ఎక్కువగా తాగాలని ఇంటి వద్దనే తగిన విశ్రాంత్రి తీసుకొని విధులకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో బండి రాము, రాజయ్య, లింకన్ రాకేష్ శర్మ, సాంబమూర్తి, జీవీ సత్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభను జయప్రదం చేయండి

టేకులపల్లి, ప్రభాతవార్త: ఈ నెల 27న పాల్వంచలోని లారీ ఆసోసియేషన్ నందు జిల్లా మహాజన స్వస్థి పార్టీ,మాదిక రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ ఆద్వర్యంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు పిలుపు నిచ్చారు. సోమవారం ముత్యాలంపాడు,టేకులపల్లి గ్రామాలలో మహాజన సోషలిస్ట్ పార్టీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడారు. గత మూడు దశాబ్దాలుగా మాదిగలు ఏబిసిడి వర్గీరణ సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుంటే రాష్ట్రంలో దేశంలో అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షాలు మౌనం వహిస్తున్నారే తప్ప ఎస్సీ వర్గీకరణ జివో కోసం చిత్తశుద్ధితో ముందుకు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ కేంద్రంగా జరుగు సోషలిస్ట్ పార్టీ మాది రిజర్వేషన్ పోరాట సమితి కమిటీల జిల్లా మహసభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత మోహన్‌రావు, నల్లగట్ల వెంకన్న, జినక వెంకన్న, రాఘవేంద్రరావు, మహేష్, శ్రీనివాసరావు, పోలపొంగు వెంకన్న, గుగ్గిళ్ల శంకర్, జనక సత్యం, వల్ల దాస్, వెంకటమ్మ, సావిత్రమ్మ, భాగ్యమ్మ, ఆశోకర్, మెంతిన కొండలరావు, గుర్రం మధులత, నల్లగట్ల మని,ఇస్త్రం, నరస కోట కాశమ్మ, చెరుకుపల్లి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**మొక్క నాటిన ఎమ్మెల్యే**

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* పచ్చటి మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందని అందుకే మన ముఖ్యమంత్రి కెసిఆర్ భావితరాలను దృష్టిలో పెట్టుకొని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమానికి





శ్రీకారం చుట్టారని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అచ్యుతాపురంలో అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన హరితదినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ చేపట్టిన పనుల యొక్క ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే తిలకించారు. ఈ క్రమంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో శాఖ ద్వారా నిర్వహించిన ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ రాష్ట్రం పచ్చదనంతో కళకళ లాడాలనే ఉద్దేశ్యంతో ప్రతీ ఏడాది ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమం ఓ ఉద్యమంలా సాగుతుందని అన్నారు. ప్రతీ పంచాయతీల పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేసి పలు రకాల మొక్కలను పెంచుతూ వాటిని ఖాళీ ప్రదేశాల్లో నాటుకుంటున్నామని అన్నారు. మొక్కలు మానవ మనుగడకు ఎంతో అవసరమని కావున ప్రతీ ఒక్కరు మొక్కల సంరక్షణపై తమవంతు బాధ్యతను వహించాలని అన్నారు. హరితహారం కార్యక్రమం ప్రారంభమై 9 సంవత్సరాలు పూర్తి చేసుకోగా ఇప్పటి వరకూ రాష్ట్రంలో దాదాపు 273.33కోట్ల మొక్కలను నాటం జరిగిందని ఇది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో



పాల్వంచ ఎఫ్‌డిఓ తిరుమలరావు, ఎంపిడిఎ శ్రీనివాసరావు, దమ్మపేట తహశీల్దార్ స్వామి, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అశ్వారావుపేటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. రాహుల్ గాంధీ నిర్వహించిన జోడోయాత్ర దాదాపు 4080 కిలోమీటర్‌లు సాగిందని ఈ యాత్ర దేశంలోనే అతిపెద్ద సామూహిక సంప్రదింపు కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పాషా, సత్యవరపు బాలయ్య, ఎంపిటిసి వేముల భారతి, సంహాచలం, మల్లి, పలగాని సుబ్బారావు, కృష్ణవేణి, అంజి, రత్నాకర్, రమాదేవి



తదితరులు పాల్గొన్నారు.

**పేద మహిళలకు చీరలు పంపిణీ:** భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ జన్మదినం పురస్కరించుకొని సీనియర్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సోమవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి



పేదలకు ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జేష్ట మాట్లాడుతూ భావి భారతావనికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, బత్తిన పార్థసారధి, దాసరి నాగేంద్రరావు, రామారావు, కన్నారావు, కృష్ణ, మోహన్‌రావు, నాగు, మంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ కార్యాలయం వద్ద మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:* మద్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మద్యాహ్నభోజన కార్మికులు ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ కృష్ణయ్యకు తమ డిమాండ్‌లను పరిష్కరించాలని వారు కోరారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకూ వంట చేయమని అన్నారు. అనంతరం సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ మద్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు, గ్రుడ్లు బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇస్తున్న మెనూకు బయట మార్కెట్‌లో ధరలతో పోల్చితే ఏ మాత్రం సరిపోవడం లేదని ఎదురు పెట్టుబడి పెట్టిన కార్మికులకు నెలల తరబడి వంట బిల్లులు, వేతనాలు అందక కార్మికులు అప్పుల పాలౌతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో



యామిని, వెంకమ్మ, నాగదుర్గ, చిలకమ్మ, ఈశ్వరమ్మ, గోపమ్మ, కనకమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమం

*దమ్మపేట, జూన్ 19 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నేడు(మంగళవారం) దమ్మపేట మండలంలో తెలంగాణ విద్య దినోత్సవ వేడుక జరుగుతుందని బిఆర్ఎస్ మండల నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని జగ్గారం, పాకలగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన మన ఊరు - మన బడి నూతన భవనాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరై ప్రారంభించనున్నారని అన్నారు. అదే విధంగా మల్కారం పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డిస్పెన్సరీలో ఏసీ సౌకర్యం కల్పించాలి

*కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో ఉన్న జేవీఆర్ డిస్పెన్సరీలో క్యాజువాలిటీలో ఏసీ సౌకర్యం ఏర్పాటు చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఏరియా జీఎం జక్కం రమేష్‌కు వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడూరి ఉపేంద్ర చారీ, బొంతు రమేష్ బాబు, మురళీకృష్ణ, బాలాజీ, అశ్వక్, ఘనపనేని శ్రీనివాసరావు, యూసఫ్, యాకూబ్, అశోక్, సతీష్; రాజేష్, ప్రమీల, ధరణి నాయక్, డేవీడ్, చిరంజీవి, నరసింహారావులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపుసంఘ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



*దమ్మపేట, జూన్ 19 ప్రభాతవార్త:* మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ప్రత్యేక మున్నూరు కాపు సంఘ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ, చవ్వ వెంకట్, ఆకుల పిచ్చయ్య, చిన్నశెట్టి చిన్నబాబు, బత్తుల నరసారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, కోరుకొండ భాస్కర్ పగడాల కృష్ణారావు, గోర్ల సత్యనారాయణ, కాళహస్తి, సుబ్బారావు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సమితిలో చేరిక

*దమ్మపేట, జూన్ 19 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు బండారు సూర్యనారాయణ తెలంగాణ రక్షణ సమితి(టిఆర్ఎస్) పార్టీలో సోమవారం చేరారు. మల్లారం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు నరాల సత్యనారాయణ బండారు సూర్యనారాయణను పార్టీ తరపున అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా 88 అంశాలపై పార్టీ మేనిఫెస్టోను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## హరితదినోత్సవంలో పాల్గొన్న ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జరిగిన హరితదినోత్సవంలో స్తానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి సోమవారం పాల్గొన్నారు. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధాన రహధారిపై పలుచోట్ల మొక్కలు నాటారు. అదే విధంగా పేరాయిగూడెం జరిగిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అదే విధంగా స్థానిక ముస్లిం మైనార్టీ బాలికల కళాశాలలో జరిగిన హరితదినోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. మారుతున్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలను కాపాడుకోవాలని ప్రతీ జీవికి ప్రాణవాయువు ఇచేచది మొక్కలేనని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులతో ర్యాలీ

**దమ్మపేట:** రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మంగళవారం దమ్మపేట సెయింట్ మేరీస్ స్కూల్ వద్ద నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. హైస్కూల్‌లో జెండా వందనం నిర్వహించి కార్యక్రమం ప్రారంభ మౌతుందని, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# పర్యావరణ సమతుల్యమే హరితహారం లక్ష్యం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 19*

పర్యావరణ కాలుష్యాన్ని చేదించే క్రమంలో పర్యావరణ సమతుల్యం పాటించేందుకే ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎంపిడివో చంద్రశేఖర్, మండల తాహాశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ పి రామారావులు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో 500 మొక్కలను నాటారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 9వ విడుత హరితహారం కార్యక్రమాన్ని దశాబ్ది ఉత్సవాల్లో ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. 2013 నుండి 2023వరకు 273 కోట్ల మొక్కలు



నాటారన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తొలి రోజుల్లో తీసుకున్న అత్యంత ప్రాదాన్యత పథకాల్లో తెలంగాణ హరితహారం ఒకటన్నారు. మన వారసులకు రానున్న తరాలకు ఆస్తులు పంచటం కన్నా స్వచ్ఛమైన గాలిని నివాసయోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందియాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది వంటిదన్నారు. నేడు నాటిన మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని ఉంచుతున్నాయన్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచిందన్నారు ప్రతి ఒక్కరు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటటం వాటి సంరక్షణ తీసుకునే బాధ్యత చేపట్టాలన్నారు. అడవులు అంతరించటం వల్లనే వాతావరణంలో వేడి పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు, సక్రమంగా వర్షాలు కురవక పోవడం, ఉష్ణోగ్రతలలో తేడాలు ఇవ్వన్నీ అడవులు అంతరించటం వల జరిగిన పరిణామాలే అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాసరావు, ఎపివో అజయ్, పంచాయతీ కార్యదర్శి ఏకలక్ష్మీ, జడ్పిటిసి వాంకుడోతు జగన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సొసటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, రాంకిషోర్ నాయక్, కాంగ్రెస్ మండల ఎస్‌టి సెల నాయకులు వాంకుడోతు గోపాల తదితరులు పాల్గొన్నారు




## ప్రోటోకాల్ పాటించని అధికారులు





*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 19*

కారేపల్లిలో ఇటీవల పంచాయతీల నూతన కార్యాలయ నిర్మాణ పనులకు సంబందించి పైలాన్ ఆవిష్కరణలో శిలా పలకంపై ఎంపిటిసి జడల వసంత పేరు లేదని ప్రోటోకాల్ పాటించని సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి వాంకుడోతు జగన్ అన్నారు. కారేపల్లిలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 17న వైరా ఎంఎల్ఏ రాములునాయక్‌చే ఆవిష్కరించిన 16 పంచాయతీల పైలాన్ ఆవిష్కరణలో శిలాఫలకంపై ఎంపిటిసి పేరున విస్మరించటం విచాకరమన్నారు ఈ విషయమై అధికారులను వివరణ అడిగితే సరైన సమాదానం తెలపలేదన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపిటిసికి జరిగి అవమానంపై జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మంత్రి పువ్వాడ అజయ్‌కు పిర్యాదు చేయనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో డంకెన రవీందర్, ఎస్‌కె గౌసుద్దీన్ లాకావత్ రాము, జుంకీలాల , భూక్యా కోటేశ్వరరావు, ఖలీలుల్లాఖాన్ పాల్గొన్నారు.

## సరిహద్దు రాళ్లు ఏర్పాటు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 19*

మండలం మాదారం పంచాయతీ గోవిందుతండా, చిన్నకట్టుగూడెం గ్రామాలలో చేపట్టిన సర్వేలో దేవాలయ భూమి 456 ఎకరాలు డిమాడిపికేషన్‌చేస్తూ సర్వే నిర్వహించారు. 5 రోజులుగా కొనసాగుతున్న సర్వేలో ప్రధానంగా కొలత రాళ్లలేని చోట, రాళ్లు పాతిస్తూ దేవాదాయ శాఖ భూములు సర్వే నంబర్లు గుర్తించి సర్వే నిర్వహించారు. కౌలు దారులు బకాయిలను ఈనెలాఖరులోగా చెల్లించాలని ఇన్సపెక్టర్ భేల్‌సింగ్ అన్నారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ అనిల్, ఇవో వేణుగోపాలా చార్యులు, పర్సా సాయికుమార్, డిప్యూటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగులో మంచినీటి సమస్యలను పరిష్కరించండి



*వైరా,జూన్ 19,ప్రభాతవార్త:*

పాలడుగు గ్రామంలో 15 రోజుల నుండి త్రాగునీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని సోమవారం ఆ గ్రామానికి వెళ్లిన వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌కు ఆ గ్రామ ప్రజలు వివరించారు. బానోతు మదన్‌లాల్ అక్కడి నుండి మిషన్ భగీరథ ఈడి ఏఈలకు ఫోన్ చేసి మాట్లాడుతూ నీళ్ళు రావడం లేదని సమస్యను తెలిపిన ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఎండలు విపరీతంగా ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు అందిస్తుందని, అలాంటి పథకం పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని ప్రజలకు వెంటనే త్రాగునీరు అందించాలని, అధికారులతో అనడంతో స్పందించిన అధికారులు వెంటనే త్రాగునీటిని పాలడుగు గ్రామానికి అందిస్తామని, ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుక

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 19 , ప్రభాతవార్త*



మండల కేంద్రంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పేదలకు, యాచకులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని, యువ నాయకుడు రాహుల్‌గాంధీనిప్రధానిగా చూసే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణావత్ భీముడు, చల్లా పుల్లయ్య,చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, నాగులుమీరా, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు



*వైరా,జూన్19,ప్రభాతవార్త:*

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి జన్మదినాన్ని పురస్కరించుకొని పిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధిని ప్రధానమంత్రి పదవిలో చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల రాముడు, కట్ల నాగ రాజు, వెంపటి రంగారావు, యామాల భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య, యామాల పరమేశ్వరరావు, కోలా వంశీ, రేచర్ల విశ్వనాధం, కట్ల శ్రీకాంత్, షేక్ మోషిన్, ఆకుల అప్పారావు, గుత్తికొండ వినోద్, బానోతు రాజేష్‌నాయక్,బానోతు సైదా, నల్లగట్ల రంజిత్, కన్నెగంటి సునీల్, అన్నపోగు నరేష్, సైదా, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆకుపచ్చని తెలంగాణ కెసిఆర్ ధ్యేయం



*వైరా,జూన్19,ప్రభాతవార్త:*

ఆకుపచ్చని హరిత తెలంగాణనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భావితరాల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా వర్షాలు సంవృద్ధిగా కురిసేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని కెసిఆర్ హరితహారం ప్రారంభించారని మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. సోమవారం వల్లాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో హరితహారం పథకం ఒకటని, ఈ పథకం కోసం పెద్ద ఎత్తున ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలు ఏర్పాటు చేసి చెట్లను పెంచే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేవిధంగా నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ, ఉప సర్పంచ్ వేమూరి కళ్యాణి, నాయకులు నల్లమోతు శ్రీనివాసరావు, తూములూరి మురళి, వేల్పుల నారాయణ, మేడూరి రామారావు, నల్లమోతు శ్రీనివాసరావు, కొమ్మినేని గోవిందరావు, మాదినేని దుర్గాప్రసాద్, షేక్ యాకూబ్‌అలి, తుమ్మల రాణాప్రతాప్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, కోసూరి రామక్రిష్ణ, మొండెం క్రిష్ణంరాజు, కిలారి కిరణ్‌కుమార్, నల్లమోతు నర్సింహారావు, యర్రగాని అర్జున్, గుమ్మా నాగయ్య, కారుకొండ బోసు, మడుపల్లి కృష్ణ, ఫ్రాన్సిస్, నల్లగొండ నాని, వడ్డెపురి రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే పలు సంక్షేమ పథకాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 19*

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు ప్రయోజనం చేకూరే పలు సంక్షేమ పథకాలను అమలుచేసిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల అన్నారు. కారేపల్లిలో సోమవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకవచ్చింది కాంగ్రెస్సేనని ప్రతి కార్యకర్త పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి సెల్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, పోలగాని శ్రీనివాసరావు, కనకం పవన్‌కళ్యాణ్, గణితం రామారావు, గమిడి నరసింహారావు, వెంకటేశ్వర్లు, బుగ్గ సురేందర్ పులసం భద్రం, లక్ష్మీ వెంకటమ్మ పార్వతమ్మ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ప్రభుత్వం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 19*

రాబోయే కేంద్ర రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీయే అధికారంలోకి వస్తుందని మండల కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు వీరప్రతాప్‌టోనీ, సొసైటీ డైరక్టర్లు హీరాలాల్‌లు అన్నారు. కారేపల్లిలో సోమవారం రాహుల్ గాందీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ కాంగ్రెస్‌పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు ఇటీవల జరిగిన కర్నాటక ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, బీముడు, కడియాల సుధాకర్, గాందీ,రఘు వీరన్న, నవీన్, బాలు రాజు, చింటూ, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత



*కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :*

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, ఏపీవో ఏ.శ్రీరాణి, తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్ సునీత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కామేపల్లి పోలీస్ స్టేషన్ అవరణంలో సోమవారం మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్ళు పోసి రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు.పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని తరిమేయాలని అన్నారు.పచ్చదనం ప్రగతికి సోపానమని హరితహారం మానవాళి మనుగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు.పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు, ఈజీఎస్ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి

### హరిత దినోత్సవంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని, భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటినట్లు, రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటగా చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయన్నారు. తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా ఒక్క రోజే పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు, వర్షాలు పడిన అనంతరం కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. 2014కు ముందు అటవీ శాఖకే పరిమితమైన మొక్కలు కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత హరితహారాన్ని ప్రవేశపెట్టి ఉద్యమంగా చేపట్టారన్నారు. ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. నేడు పచ్చని తెలంగాణగా దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉందన్నారు. ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను స ంరక్షించడానికి హరితహారం తోడ ్పడిందన్నారు. తక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రెవల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. మానవుడి ఆయు: ప్రమాణాలు తగ్గడానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యం అన్నారు. చెట్లను పెంచడం ద్వారానే ఉష్ణోగ్రతలను తగ్గించవచ్చన్నారు. భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, మంచి వాతావరణం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలి

### : జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్‌గౌడ్

*నాగారం 19 ప్రభాతవార్త*

నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గడించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం గోపాలపురంలో హరితోత్సవంలో భాగంగా పులుగురి రాజేశ్వరి బలరాంరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చును. ఆయిల్ ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దిగుబడినిస్తుందని నాటిన నాలుగో సంవత్సరం తర్వాత పంట కోత మొదలై ప్రతి నెల పంట దిగుబడి వస్తుందన్నారు. ఒక ఎకరంలో సగటున ఎనిమిది నుంచి పది టన్నుల దిగుబడి వస్తుందన్నారు. సంవత్సరం వయసున్న మొక్కలను త్రికోణకార పద్ధతిలో గాని చతురస్రాకార పద్ధతిలో గాని నాటుకోవాలన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు



*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్‌పై మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో డాక్టర్ నవ్యకాంత్ సహకారంతో సోమవారం మానవహారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ గ్రామస్థులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు కూడా తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఉండాలని, హెచ్ఐవి బారిన పడిన వారిని వివక్షత చిన్న చూపుతో చూడకూడదని వారిని ఆదరించాలని, సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరు కూడా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వరనంయలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లవన్‌కుమార్, డాక్టర్ శ్రీజన్య, హెత్త్ సూపర్ వైజర్లు విజయశ్రీ, వసంత, రామారావు, ఛార్లెస్, లింక్ వర్కర్ అనిల్‌కుమార్, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన మార్కెట్ కార్యదర్శికి ఘన సన్మానం

*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*



కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శిగా పనిచేస్తున్న కిరణ్ పదోన్నతిపై గ్రేడ్ 3 కార్యదర్శిగా దమ్మపేట కార్యదర్శిగా వెళ్ళటంతో సోమవారం కల్లూరు, పెనుబల్లి మండలాలకు చెందిన చెక్ పోస్ట్ నిర్వాహకులు సిబ్బంది ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. గత రెండు సంవత్సరాలుగా కల్లూరు మార్కెట్ కమిటిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ లాభాల్లో గడించటానికి కృషిచేసిన కార్యదర్శి కిరణ్, అదే విధంగా ఉద్యోగ నాయకునిగా ఉంటూ ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు పలు విధాలుగా సేవలను అందిస్తూ మార్కెట్ కమిటీ రెండు మండలాల పాలకవర్గం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వజీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం అందరి బాధ్యత

*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*



మొక్కలు పెంచడం అందరి బాధ్యత అని ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ అన్నారు. ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో ఆయన మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మొక్కలు నాటటం, పెంచడం ద్వారా పర్యావరణం పరిరక్షించి ఆహ్లాదకరంగా, ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. కల్లూరు పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కార్యాలయాలు, గ్రామపంచాయితీ కార్యాల యాలలో పలు రకాల మొక్కలను నాటి పరిరక్షించాలని ఆర్డిఓ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ బి. రవికుమార్, ఎస్సై రఘు, డిఏఓ వివి. శకుంతల, ఎంపిఓ వీరాస్వామి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష రూపాయల ఋణమాఫీ వెంటనే చేయాలి

*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ వెంటనే చేయాలని రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు డిమాండ్ చేశారు. ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేసి ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల ఋణమాఫి చేస్తానని ఇచ్చిన హామీను ఇంత వరకు అమలుచేయలేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో వాతావరణంలో మార్పులు, తెగుళ్ళు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గటం, విత్తనాలు, ఎరువుల రేట్లు పెరగటంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థిఇ ఏర్పడిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతుల ఋణమాఫి చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున రైతులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, మండల అధ్యక్షులు దోమతొట్టి పుల్లయ్య, బట్టు నరసింహారావు, ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, రైతు సంఘం నాయకులు మండేపూడి చిన్న నాశరయ్య పాల్గొన్నారు.




## బీసీ లోన్ల దరఖాస్తు స్వీకరణ గడువు పొడగించాలి

*పెనుబల్లి, జూన్ 19, ప్రభాతవార్త*

బీసీలోన్ల దరఖాస్తు సేకరణ గడువు పొడిగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. మండలంలో బీసీలు అధికంగా ఉండటం వలన కులం సర్టిఫికేట్ ఆదాయం, సర్టిఫికేట్‌లు మీ సేవలలో దరఖాస్తు చేసుకున్నా గాని వారం పది రోజులు కూడా సర్టిఫికేట్లు రాని పరిస్థితి ఉందని గడువు అయిపోతున్నా గాని సర్టిఫికేట్లు ఇవ్వని పరిస్థితి ఉందని కావున బిసి లక్ష రూపాయల లోన్ల దరఖాస్తు గడువు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. తహశీల్దార్ మీ సేవా కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగి విసిగిపోతున్నారని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గడువు పెంచాలన్నారు.

## సంపూర్ణ సురక్ష హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన సదస్సు



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు తల్లాడ వైద్యాధికారి, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో సోమవారం సంపూర్ణ సురక్ష హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ స్కీం సూపర్ వైజర్ నీరూషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకునేందుకు వీలుగా రూపొందించిన కార్యక్రమాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవి నిర్ధారణ అయిన వారు భయపడాల్సిన అవసరం లేదని మందులు వాడటం వలన వారి యొక్క జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఐ. రత్నమనోహర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ప్రజలు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ఆమె భర్త గర్భిణి సమయంలో హెచ్ఐవి రక్తపరీక్ష చేయించుకుంటే పుట్టబోయే బిడ్డకు ఈ వ్యాధిరాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె. పెద్ద పుల్లయ్య, స్టాఫ్ నర్స్ కళావతి, లింక్ వర్కర్ సుధారాణి, ఎల్‌టి కృష్ణ, ఎఎన్ఎం రాజేశ్వరి, నిర్మల, లక్ష్మణ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ గంటా శ్రీలతకు సమస్యలతో కూడుకున్న వినతిపత్రాన్ని అందజేశారు.ఆ సంఘం జిల్లా నాయకులు కొండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు ఉచిత విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, రైతుల బ్యాంక్ ఋణాలను రద్దు చేసి కొత్త ఋణాలు ఇవ్వాలని, వ్యవసాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయాలని రైతాంగ సమస్యలు పరిష్కరించేంత వరకు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, రైతులు జి. నరసారావు, సుజ్ఞాన్‌రావు, నరసింహారావు, రాము, సైదులు, సురేష్, కిరణ్, రామారావు, నాగ నరసింహారావు పాల్గొన్నారు.



# త్వరితగతిన పాఠశాల భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలి: కందాళ

*నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మనఊరు-మనబడి పథకం క్రింద మంజూరైన ప్రభుత్వ పాఠశాల పనుల పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ మండలంలో మనఊరు-మనబడి పథకం క్రింద ఎన్ని పాఠశాల భవనాలు మంజూరైనాయి, ఎన్ని భవనాలు పూర్తి అయ్యాయి, మిగిలిన వాటిని ఎప్పటికల్లా పూర్తి చేస్తారని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంగాపురంతండా, నాచేపల్లి పాఠశాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో ఆయన మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఆర్అండ్‌బి డిఈ చంద్రశేఖర్, ఎంఇవో రాములు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం, స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. బిసిబంధు కోసం లబ్దిదారులకు ఇచ్చే



కుల, ఆదాయ ధృవపత్రాలను సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మండల తహసీల్దార్ దార ప్రసాదు, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ పేరుతో ప్రభుత్వం మోసం

*నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* గొల్ల కురుమలు అందరికి గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయకుండా మోసం చేస్తోందని, ఫలితంగా గొల్ల కురుమలు అప్పుల పాలైనారని యాదవ సంఘం యూత్ పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో మల్లెబోయిన ఉపేందర్ మాట్లాడుతూ రెండవ విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులను ఎంపిక చేసి నాలుగేళ్ళు కావస్తున్నా నేటి వరకు గొర్రెలు పంపిణీ చేయలేదని ఆయన అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో గొర్రెలు పంపిణీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదని ఆయన ఆరోపించారు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు సంభందించి రూ.10లక్షలు ఇవ్వాలని, గొల్ల కురుమ కులానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు 75శాతం సబ్సిడీతో రూ.30 లక్షలుతో గొర్రెల ఫామ్ ఏర్పాటు చేయించాలని



ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు కనకబండి సీతారాములు, మండల నాయకులు చల్లా వెంకటప్పయ్య, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, సైదులు, బొమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శం



*నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శమని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు వారు హరితదినోత్సవం కార్యక్రమంను ఘనంగానిర్వహించారు. కళాశాల ఆవరణలో వారు మొక్కలు నాటి నీళ్ళు పోసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎస్సై జి.స్రవంతి, ఏపివో అశోకరాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఏ.పరంజ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవేందర్, ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు హరితదినోత్సవం కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో త్రుటిలో తప్పిన అగ్నిప్రమాదం

*నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి గ్రామంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల నందు సోమవారం మధ్యాహ్నం భోజనం వండే సమయంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలెండర్ నుంచి గ్యాస్ లీక్ అయి ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురైనారు. పాటశాల సమీపంలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది సమాచారం తెలుసుకుని వెంటనే కార్బన్‌డైయాక్సైడ్ పరికరాలతో వచ్చి మంటలను ఆర్పివేసారు. త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. ఈ సమయంలో ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో 120 మంది చిన్నారి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు. ఎవ్వరికి ఏమీ కాక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* తాళ్లగూడెం గ్రామంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పింజరమడుగు ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి పార్టీ శ్రేణులు, అభిమానులకు, గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో సర్పంచ్ లకావత్ సునీత, నాయకులు పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచ్ సపావట్ శంకర్, నల్లమోతు వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకట నర్సయ్య, వెంకటి, నరేష్, నగేష్, బాలబోయిన చిన్న భిక్షం, బాలయ్య, కోటయ్య, పోట్ల రామయ్య, వేముల వెంకటేశ్వర్లు, జగ్గయ్య, వీరబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బర్లగూడెం, పండితాపురం, కామేపల్లి, పింజరమడుగుబద్దుతండా తదితర గ్రామాల్లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ ప్రేమ్‌కుమార్ కేకు కట్ చేసి స్వీట్లుపంపిణీ చేశారు. మొక్కలు కూడా నాటారు. బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు జన్నారపు లింగయ్య, ఉపసర్పంచ్ అజ్మీరా అర్జున్, భూక్యా లాలు, కొర్రా రాములు, యువకులు, ఉపసర్పంచ్ బానోత్ బాబు, దారావత్ సంత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో హరితోత్సవం

*కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో సబ్ స్టేషన్‌లో హరితోత్సవంనుసోమవారం పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కోట రవికుమార్, ఎస్సై అన్నం కిరణ్‌కుమార్, కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏడిఈ ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఊట్కూరు సర్పంచ్ కోడెం సులోచన, కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్, విద్యుత్ సిబ్బంది పచ్చని మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు నీళ్లుపోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు, కారేపల్లి ఎఈలు, స్థానిక లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, జెఎల్ఎం నాగేశ్వరావు పాల్గొన్నారు.

## పాఠశాలల పని వేళల్లో మార్పులు చేయాలి

*కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పాఠశాలల పని వేళల్లో మార్పులు చేయాలని లేదా సెలవులను పొడిగించాలని టీఎస్‌టీటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ వీరునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్నారని, రోజు వారీగా సుమారు 45 నుండి 50డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదవుతుందని తెలిపారు.




## అక్రమ మట్టి తోలకాలపై చర్యలు తీసుకోండి



*ముదిగొండ, జూన్ 19, (ప్రభాతవార్త) :* ముదిగొండలో గల ప్రాచీనమైన శ్రీ నర్సింహస్వామి దేవాలయానికి వెళ్ళే దారి మట్టిని అక్రమంగా గుత్తేదారులు ఎత్తుకెళ్ళటంపై సోమవారం స్థానిక సర్పంచ్ మందారపు లక్ష్మీ వెంకన్న, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్ గ్రామస్తులతో కలిసి డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అక్రమంగా మట్టి తీసుకెళ్ళిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దేవాలయ దారిని పునరుద్ధరించాలని ప్రజలు కోరారు.

## ఘనంగా వారితోత్సవం .



*ముదిగొండ, జూన్ 19, (ప్రభాతవార్త) :* పర్యావరణ పరిరక్షణలో మొక్కలు చాలా కీలక పాత్ర పోషిస్తాయని మొక్కలు నాటడం వలన సకాలంలో వానలు పడటంతో పాటు రాష్ట్ర మొత్తం పచ్చగా ఉంటుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సోమవారం హరితోత్సవంలో న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలోని వెంచర్‌లో ఎకరం గ్రీన్ బెల్ట్ నప్లలంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ వాగదాని కన్నయ్య, ఎంపీటీసీ నానబాల మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ పోట్ల ప్రసాద్, మందారపు వెంకన్న, ఉపాధి హామీ పథకం ఏపీ, డీసీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో, డి శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ జి శిరీష, ఎంపివో సూర్యనారాయణ, అమరయ్య, గోవిందు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):* రాజేశ్వరపురం, చెన్నారం గ్రామాలలో సోమవారం శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్



జటంగి చంద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న కందాళ వెళ్ళి పరామర్శించారు. వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఇటీవల చెన్నారం గ్రామంకు చెందిన చేకూరి పవన్ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుడి కటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుడు చేకూరి పవన్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయంను ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కోటి సైదారెడ్డి, వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనమే ప్రభుత్వ లక్ష్యం



-ప్రతిష్టాత్మకంగా హరితోత్సవం

-మణుగూరు అటవీ శాఖ

హరితోత్సవంలో ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19ః**

పచ్చదనమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఆకుపచ్చ తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు అటవీ శాఖ ఆధ్వర్యంలో రథం గుట్ట అర్బన్ పార్కు నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పల్లెలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరు మొక్కలు నాటాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మొహిఉద్దీన్, మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎఫ్ఆర్‌వోలు ద్వాలీయా, తేజశ్రీ, ఎంపీడీవో చంద్రమౌళీ, ఎంపీవో వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, జావీద్‌పాష, ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ కార్యక్ర మంలో ఐడీవోసీ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అడవులు అంతరించిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిందని, తద్వారా భావితరాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుక పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో అశోక చక్రవర్తి, ఏవో గన్యా, కలెక్టరేట్ సిబ్బంది అనంత రామకృష్ణ పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో

# ఘనంగా హరితోత్సవం





- పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ నర్సరీని ప్రారంభించిన ఎస్పీ

- సతీసమేతంగా మొక్కలు నాటిన ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 – ప్రభాతవార్త:**

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హేమచంద్రాపురం గ్రామంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ హరితోత్సవం సందర్భంగా భద్రాద్రి పోలీస్ నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీని ఆయన మొక్కలు నాటి ప్రారంభించారు. తన సతీమణి ప్రీతితో కలిసి మొక్కలు నాటారు. సుమారు 600 మొక్కలను నాటారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా కోట్ల మొక్కల్ని నాటి పచ్చని తెలంగాణగా మార్చుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా పోలీస్‌శాఖ తరపున నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను నాటే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, ఆర్మడ్ రిజర్వు ఇన్స్పెక్టర్లు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు తుమ్మలపల్లి ప్రసాద్‌కు మోటూరి హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానం

-పుట్టపర్తిలో అవార్డు అందజేత

**ప్రభాతవార్త, ఖమ్మం**



అత్యంత ప్రతిస్టాత్మకమైన మోటూరి హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును సీనియర్ జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ ఈ నెల 20 పుట్టపర్తిలో అందుకోనున్నారు. మోటూరి హనుమంతరావు పేరు మీద ప్రతి సంవత్సరం జర్నలిజంలో ఉత్తమ విలువలతో కూడిన కథనాలు రాసిన వారికి ఈ అవార్డును ప్రజాశక్తి పత్రిక ఆధ్వర్యంలో ఇచ్చి గౌరవిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న మగువా నీకు వందనం అనే శీర్షికతో రాసిన వార్తా కథనం నవభూమి పత్రికలో ప్రచురితమంది. ఈ కథనానికి గాను మోటూరి హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు ప్రసాద్ ఎంపికయ్యారు. సాదాసీదా జీవనం గడిపే తుమ్మలపల్లి ప్రసాద్ 1993 జూలైలో ఆంధ్రభూమి పత్రికలో తన జర్నలిస్ట్ జీవితానికి శ్రీకారం చుట్టారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల విలేకరిగా 1995 వరకు పనిచేశారు. ఆ తర్వాత 1995 నుంచి వార్త దినపత్రికలో ఇల్లందు నియోజకవర్గ విలేకరిగా జాయినయ్యారు. 2006 వరకు వరుసగా పది సంవత్సరాల పాటు వార్తలో కొనసాగారు. అపార అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్ట్‌గా, పొలిటికల్ ఎనలిస్టుగా వివిధ దినపత్రికలలో స్వంతంత్ర రచన చేస్తున్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల నుండి నవభూమి పత్రికలో స్టేట్ బ్యూరో చీఫ్‌గా పనిచేస్తున్నారు.

## రేగాకు తృటిలో తప్పిన పెనుప్రమాదం


**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలంలోని ముసలిముడుగు గ్రామపంచాయతీలోని సందెలపాడు ఫారెస్టు నర్సరీ జరిగిన హరితోత్సవం కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విఫ్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు మహోత్సవాన్ని ముగించుకుని తిరుగు ప్రయాణంలో ముసలి మడుగు అడ్డరోడ్డులో ఆకస్మాత్తుగా ట్రాక్టర్ అడ్డు రావడంతో రేగా కాన్వాయి ఒకసారిగా బ్రేకులు వేసే సరికి రెండు వాహనాలు ఢీ కొన్నాయి. దీంతో వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. దీంతో రేగాకు పెనుప్రమాదం తప్పింది. అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.

## బాధ్యతలు చేపట్టిన సీఐ

**జూలూరుపాడు, జూన్ 19 – ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన సీఐల బదిలీల్లో భాగంగా జూలూరుపాడు సీఐగా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సీఐగా ఇక్కడ విధులు నిర్వహించిన వసంత్ కుమార్ వరంగల్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహబూబాబాద్ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు.